ప్రకటనలకు(అడ్వర్టైజ్మెంట్స్) కొరకు సంప్రదించండి.
Publisher & Editor:9391690609,office:7893003409

www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
బుధవారం 17 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 119 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

ప్రభుత్వ భూముల కబ్జాపై మంత్రి ఆగ్రహం

- తక్షణం భూకబ్జాలపై దృష్టి పెట్టండి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్,జూలై16 (అక్షరంన్యూస్)

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైనా అధికారులు స్పందించకపోవడంపై ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తం

➤ మిగతా 2వ పేజీలో..

పాస్‌బుక్ ఆధారంగానే
రూ.2లక్షల రుణమాఫీ

- ఈ నెల18న రూ.లక్ష లోపు రుణాలకు ముందు చెల్లింపు
- రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు ఆదేశాలు
- కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,జూలై16 ((అక్షరంన్యూస్)

పంట రుణాల మాఫీ విషయంలో రేషన్‌కార్డు నిబంధనపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇచ్చారు. పాస్‌బుక్ ఆధారంగానే రూ. 2లక్షల రుణమాఫీ ఉంటుందని వెల్లడించారు. కుటుంబాన్ని గుర్తించేందుకే రేషన్‌కార్డు నిబంధన పెట్టినట్లు చెప్పారు. ఈ నెల 18న రూ. లక్ష లోపు రుణాలు మాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఎల్లుండి సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు. రుణమాఫీ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కలెక్టర్ల సమావేశంలో రుణమాఫీ మార్గదర్శకాలపై సీఎం వివరించారు. రాష్ట్రంలో పంట రుణాల మాఫీకి ప్రభుత్వం మార్గదర్శకాల ను విడుదల చేసింది. పథకం అమలు విధి విధానాలను వివరిస్తూ సోమవారం జీవో ఆర్టీ నంబరు 567 ఉత్తర్వులు జారీ చేసింది. ఒక రైతు కుటుంబానికి గరిష్ఠంగా రూ. 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేయనుంది. రైతు కుటుంబం గుర్తింపునకు తెల్లరేషన్ కార్డు(ఆహారభద్రత కార్డు)ను ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించింది. అన్ని షెడ్యూల్డు, వాణిజ్య, ప్రాంతీయ గ్రామీణ, జిల్లా సహకార బ్యాంకుల నుంచి 2018 డిసెంబరు 12 నుంచి మంజూరైన, రెన్యువలైన రుణాలకు, 2023 డిసెంబరు 9 వరకు బకాయి ఉన్న పంట రుణాలకు, స్వల్పకాలిక రుణాలకు ఇది వర్తిస్తుందని... రుణాల అసలు, దానికి వర్తించే వడ్డీని కలిపి రూ. 2 లక్షలు మాఫీ అవుతాయని ప్రభుత్వం తెలిపింది. అయితే తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్లు ప్రకటించటంతో విపక్షాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు నిబంధనపై సీఎం స్పష్టత ఇచ్చారు. రూ. 2లక్షల రుణమాఫీకి సంబంధించి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.. కొన్ని వివరణాత్మక అంశాలతో రుణమాఫీ చేయనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది.. దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించి.

➤ మిగతా 2వ పేజీలో..

కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

హల్వా తయారీలో పాల్గొన్న నిర్మలా సీతారామన్

న్యూఢిల్లీ,జూలై16(((అక్షరంన్యూస్))

ఏటా కేంద్ర బ్జడెట్ ప్రవేశపెట్టేందుకు ముందు జరిగే హల్వా వేడుక నేడు జరిగింది. కేంద్ర బడ్జెట్ 2024 రూపకల్పన ఆఖరు దశకు రావడంతో ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని బడ్జెట్ ప్రెస్ వద్ద హల్వా వేడుకను ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్వహించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో పాటు సహాయ మంత్రి పంకజ్ చౌధురి ఈ వేడుకలో పాల్గొన్నారు. కేంద్ర బ్జడెట్ 2024ను జూలై 23న ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. గత మూడు కేంద్ర బడ్జెట్ ల తరహాలోనే ఈసారి ప్రవేశపెట్టబోతున్న మధ్యంతర బడ్జెట్ 2024ను కూడా పేపర్ లెస్ గానే ప్రవేశపెట్టనున్నారు.

➤ మిగతా 2వ పేజీలో..

సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతాం

- వివిధ శాఖలకు చెందిన 31అంశాలు పెండింగ్
- భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై16((అక్షరంన్యూస్))తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన 31అంశాలు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల ఢిల్లీ

➤ మిగతా 2వ పేజీలో..

ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు

చెడ్డపేరు తేవద్దు..తెచ్చుకోవద్దు

మంత్రులకు సిఎం చంద్రబాబు సూచన

అమరావతి,జూలై16(అక్షరంన్యూస్)

ఉచిత ఇసుక విధానంలో మంత్రులు, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని సీఎం చంద్రబాబు సూచించారు. కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అక్టోబరు తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయి. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నాం. డంప్ యార్డుల్లో 43 లక్షల టన్నుల ఇసుక ఉంది. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడిక, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. కొత్త మంత్రులు ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

➤ మిగతా 2వ పేజీలో..

ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్‌కు లేదు

- కొందరు ప్రోటోకాల్ లేకుండా బతకలేక పోతున్నారు
- పార్టీలు మారడం అన్నది చాలా కామన్
- కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

➤ మిగతా 2వ పేజీలో..

బాలిక హత్య హత్య కేసులో సంచలన విషయాలు

- శవాన్ని రాయికట్టి నదిలో పడేసినట్లు గుర్తింపు
- బాలురు సాయం అందించిన తల్లిదండ్రులు
- నంద్యాల ఎస్పీ ఆదిరాజ్ సింగ్ వెల్లడి

నంద్యాల,జూలై16((అక్షరంన్యూస్)

ఏపీలో సంచలనం రేపిన బాలిక సామూహిక హత్యాచారం ఘటనపై పోలీసులు సంచలన విషయాలు వెల్లడించారు. నంద్యాల జిల్లా ముచ్చుమర్రిలో 8 ఏళ్ల బాలికపై ముగ్గురు మైనర్ బాలురు అఘాయిత్యానికి పాల్పడి హత్య చేయడం తెలిసిందే. బాలురు సెల్‌ఫోన్లో అశ్లీల వీడియోలు చూసేవారని, ఈ క్రమంలో అఘాయిత్యం చేసి ఉంటారని నంద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా, మాజీ ఎస్పీ రఘువీరా రెడ్డి తెలిపారు. చాక్లెట్ ఇచ్చి బయటకు తీసుకెళ్లి బాలికపై మైనర్ బాలురు లైంగిక దాడికి పాల్పడి దారుణం చేసినట్లు వెల్లడించారు. మొదట బాలిక మృతదేహాన్ని ఆ బాలుర తండ్రి మరొకరి సాయంతో గడ్డిలో పెట్టి వనమలపాడుకు బైకు మీద తీసుకెళ్లారు... అక్కడి నుంచి పుట్టిలో తీసుకెళ్లి బాలిక మృతదేహానికి రాయి కట్టి కృష్ణా నదిలో పడేశారని సంచలన విషయాలు వెల్లడించారు. పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటారని అఘాయిత్యానికి పాల్పడిన ఓ బాలుడి తండ్రి, పెదనాన్న బాలిక డెడ్ బాడీని మాయం చేశారు. వారిని కేసులో ఏ4, ఏ5గా చేర్చనున్నారు. ముచ్చుమర్రి బాలిక కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని,

➤ మిగతా 2వ పేజీలో..

ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

ఉగ్రవాదుల ఏరివేతకు ఆర్మీకి పూర్తి స్వేచ్ఛ: రాజ్‌నాథ్

శ్రీనగర్,జూలై16 (అక్షరంన్యూస్)

జమ్మూ-కాశ్మీర్‌లోని దోడాలో ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు భారత ఆర్మీ సైనికులు వీరమరణం పొందిన నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రంగంలోకి దిగారు. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదీతో మాట్లాడారు. నలుగురు సైనికులు అమరులు అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలైనా తీసుకునేందుకు స్వేచ్ఛ ఇస్తున్నట్టు ఆర్మీ చీఫ్‌కు రక్షణమంత్రి చెప్పారు. ఇక ఎన్‌కౌంటర్‌కు సంబంధించి దోడాలో పరిస్థితులు, కొనసాగుతున్న ఆపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున సాయుధ ఉగ్రవాదులతో భారత ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక పోలీసు బలగాలు సంయుక్తంగా ఎన్‌కౌంటర్ ఆపరేషన్ చేశారు. అయితే ఈ ఆపరేషన్‌లో ఒక అధికారితో సహా నలుగురు సైనికులు అసువులు బాశారు. పలువురికి గాయాలు అయినట్టు ఆర్మీ వర్గాలు తెలిపాయి. రాత్రి 9 గంటల సమయంలో ఎన్‌కౌంటర్ మొదలైంది. అయితే ఉగ్రవాదులు దొంగదెబ్బ తీయడంతో నలుగురు జవాన్లు కోల్పోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. జమ్మూ ప్రాంతంలో ఇటీవల జరిగి రెండో

➤ మిగతా 2వ పేజీలో..

రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్

అధికారికంగా ప్రకటించిన అధ్యక్ష అబ్యర్థి ట్రంప్
వాన్స్ భార్య ఉషా చిలుకూరి..ఏపి మూలాలనున్న వ్యక్తి

వాషింగ్టన్,జూలై16 (అక్షరంన్యూస్)

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్‌లో జరగనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ పేరును రిపబ్లికన్ పార్టీ అధికారికంగా ఖరారు చేసింది. మిల్వాకీలో సోమవారం జరిగిన సదస్సులో ట్రంప్‌కు నామినేషన్‌ను కూడా అందజేసింది. దీంతో ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా అత్యంత విధేయుడైన జేమ్స్ డేవిడ్ వాన్స్ పేరును ప్రకటించారు. కాగా డేవిడ్ వాన్స్ భార్య భారతీయ-అమెరికన్. ఆమె పేరు ఉషా చిలుకూరి వాన్స్. ఆమె మూలాలు మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆమె తల్లిదండ్రులు భారతీయ వలసదారులుగా శాన్ ఫ్రాన్సిస్కోలో స్థిరపడ్డారు. ఉషా 1986లో పుట్టారు. ఆమె ఉన్నత విద్య అభ్యసించారు. ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఒక ప్రతిష్ఠాత్మక సంస్థలో కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేస్తున్నారు.

➤ మిగతా 2వ పేజీలో..

బాలిక హత్య హత్య కేసులో సంచలన విషయాలు

➢ మొదటి పేజి తరువాయి

బాలిక మృతదేహానికి రాయి కట్టి కృష్ణా నదిలో పడేశారని సంచలన విషయాలు వెల్లడించారు. పిల్లలు కేసుల్లో ఇరుక్కుంటారని అఘాయిత్యానికి పాల్పడిన ఓ బాలుడి తండ్రి, పెదనాన్న బాలిక డెడ్ బాడీని మాయం చేశారు. వారిని కేసులో ఏ4, ఏ5గా చేర్చనున్నారు. ముచ్చుమర్రి బాలిక కేసు ఇంకా విచారణ దశలోనే ఉందని, మృతదేహం కోసం అన్ని ప్రయత్నాలు చేశామన్నారు. సాక్ష్యాలు సేకరించిన తరువాత కేసును పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మొదట బాలిక మిస్సింగ్ 69/21 సెక్షన్ నుంచి 70/2, 103/1, 238ఏ గా కేసును మార్చినట్లు నంద్యాల ఎస్పీ మంగళవారం మీడియాకు తెలిపారు. పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. మొదట బాలిక మిస్సింగ్ కేసు నమోదుచేయగా, అనంతరం కేసును అత్యాచారం, హత్య సెక్షన్లు జత చేసినట్లు ఆయన వెల్లడించారు. బాలికలు, యువతులు, మహిళలపై అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు తరచూ కౌన్సెలింగ్ ఇస్తున్నాం, చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నా ఇలాంటివి జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక మిస్సింగ్ ఫిర్యాదు వచ్చిన వెంటనే యాక్షన్ తీసుకుని గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆడుకుంటున్న ఓ చిన్నారి చెప్పిన సమాచారంతో దర్యాప్తు ముమ్మరం చేసి ముగ్గురు మైనర్ బాలుర్ని గుర్తించినట్లు చెప్పారు. నంద్యాల జిల్లాలోని పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో కొన్ని రోజుల కిందట ముగ్గురు బాలురు ఓ 8 ఎనిమిదేళ్ల బాలికకు మాయమాటలు చెప్పి తీసుకెళ్లి, అత్యాచారం చేశారు. విషయం ఎవరికైనా చెబుతుందని బాలికను హత్య చేశారు బాలురు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడి హత్య చేసిన ముగ్గురు 14 నుంచి 16 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలురను

అదుపులోకి తీసుకున్నారు. రోజులు గడుస్తున్నా, బాలిక మృతదేహం లభ్యం కావడం లేదు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, గజ ఈతగాళ్లు రోజుల తరబడి కృష్ణా నదిలో వెతికినా ప్రయోజనం లేకపోయింది. పోలీసులు బాలురు చెప్పిన చోట తవ్వి చూసినా బాలిక డెడ్ బాడీ దొరకలేదు. మరోసారి విచారించగా శవాన్ని నదిలో పడేశామని చెప్పగా ఆకోణంలో విచారణ చేపట్టి, గజ ఈతగాళ్లు కాలువలో గాలించినా డెడ్ బాడీ దొరకలేదు. తల్లిదండ్రులు పనుల్లో బిజీగా ఉండటం, ఇద్దరి పర్యవేక్షణ లేకపోవడం, కొందరు తల్లిదండ్రులు కూలీ పనికి వెళ్తూ పిల్లల్ని గ్రాండ్ పేరెంట్స్ వద్ద వదిలి వెళ్తున్నారు. పిల్లలపై సరైన పర్యవేక్షణ లేకపోవడం, కొందరి ఇళ్లల్లో తాగడం లాంటి పెద్దల వ్యసనాల కారణంగా బాలురు, యువత లైంగిక దాడులకు పాల్పడే అవకాశం ఉందన్నారు.

సమస్యలను పార్లమెంటులో లేవనెత్తుతాం

➢ మొదటి పేజి తరువాయి

పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో మాట్లాడారని ఎంపీ చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే ఇప్పటివరకూ సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలుగా పార్లమెంట్‌లో రాష్ట్ర సమస్యలపై గళమెత్తుతామని ఆయన చెప్పుకొచ్చారు. బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు కూడా సమస్యలపై దృష్టి పెట్టాలని కోరారు. 'బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ సమస్య చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. విభజన హామీల్లో మొదటగా ఇచ్చిన హామీ ఇది. తెలంగాణకు సైనిక్ స్కూల్ కేటాయించాలి. వరంగల్, కరీంనగర్‌లను స్మార్ట్ సిటీలుగా చేస్తామని కేంద్రం ప్రకటించింది, కానీ ఆ విషయాన్ని కన్ఫార్మ్ చేయడం లేదు. వెనకబడిన జిల్లాలకు స్పెషల్ అలవెన్స్ కింద రూ.450కోట్లు కేటాయిస్తామని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ఆ నిధులను తెలంగాణకు ఇవ్వాలి. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అంశాన్ని కూడా పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. సింగరేణిని ప్రైవేట్ పరం చేయాలని కేంద్రం చూస్తోంది. దాన్ని అడ్డుకుంటాం. హైదరాబాద్‌లో ఎ÷ఎఖీ ఏర్పాటు చేయాలి. దీని కోసం 49వేల ఎకరాల భూమి ఇస్తామని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే కేంద్రానికి చెప్పింది. భువనగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాష్ట్రంలో ఎఐఓఏర్పాటు చేయాలి. గత ఆరు నెలలుగా తెలంగాణలో స్వేచ్ఛ పాలన సాగుతోంది. మేము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం' అని అన్నారు. రుణమాఫీపై విపక్షాలు విమర్శలు చేస్తున్నారని, నిజమైన రైతుకి మాత్రమే మాఫీ అందించేందుకు కొన్ని షరతులు పెట్టినట్లు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ గుండు సున్నాగా మారుతోందని ఎద్దేవా చేశారు. బీజేపీ వాళ్లు కూడా ఇతర రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని మంత్రి పదవులు కట్టబెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా వారంతటికి వారే వచ్చి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలను బెదిరించి పార్టీలో చేర్చుకున్నట్లు గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. దానికి సంబంధించిన ఆధారాలు ఉంటే చూపించాలి. ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ పూర్తిగా సహకరించిందని ఎంపీ కిరణ్ కుమార్ ఆరోపించారు.

రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్

న్యూయార్క్ టైమ్స్ ప్రకారం.. ఆమె యేల్ విశ్వవిద్యాలయం నుంచి హిస్టరీలో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేశారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. ఉషా వాన్స్ వృత్తిపరంగా కూడా మంచి ట్రాక్ రికార్డును కలిగివున్నారు. న్యాయవాదిగా నామినేట్ అవ్వడానికి ముందు ఆమె సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్ వద్ద సహాయకురాలిగా పనిచేశారు. అంతేకాదు యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీకి మేనేజింగ్ ఎడిటర్‌గా, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా కూడా పని చేశారు. ఆమె తర్వాత ముంగెర్, టోల్లెస్, ఓల్సన్ సంస్థలకు కార్పొరేట్ న్యాయవాదిగా పనిచేశారు. యేల్ యూనివర్సిటీలో నాలుగేళ్లపాటు పాఠ్యేతర కార్యకలాపాలు నిర్వహించిన తర్వాత కేంబ్రిడ్జ్ నుంచి ఉషా చిలుకూరికి గేట్స్ ఫెలోషిప్ దక్కింది. దీంతో ఆమె తన అధ్యయనాలను కొనసాగించారు. కేంబ్రిడ్జ్‌లో వామపక్ష, ఉదారవాద బృందాలతో కలిసి పనిచేశారు. 2014లో డెమొక్రాట్ పార్టీ సభ్యురాలిగా ఆమె రిజిస్టర్ అయ్యారు. కాగా యేల్ లా స్కూల్‌లో స్కాలర్‌షిప్ పొందిన జేమ్స్ డేవిడ్ వాన్స్‌తో ఉషా చిలుకూరికి పరిచయం అయ్యింది. ఒకరినొకరు ఇష్టపడడంతో 2014లో ఈ జంట కెంటుకీలో పెళ్లి చేసుకున్నారు. ఒక హిందూ పూజారి ప్రత్యేక నిర్వహించిన వేడుకలో ఇద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఉషా వాన్స్ తన భర్త జేమ్స్ డేవిడ్ జాతీయ స్థాయి నాయకుడిగా ఎదగడంలో కీలక పాత్ర పోషించారు. అమెరికా గ్రామీణంలో దిగజారుతున్న పరిస్థితులపై ఆయన ఆలోచనలకు ఒక రూపం తీసుకొచ్చి 'హిల్‌బిల్లీ ఎలిజీ' పేరిట బుక్‌గా రూపాంతరం చెందించారు. ట్రంప్ కుటుంబానికి వాన్స్ ఎలా దగ్గరయ్యారు వంటి ఆసక్తికరమైన విషయాలను ఇందులో పొందుపరిచారు. 2016లో ఈ బుక్ అమెరికాలో అత్యధికంగా అమ్ముడుపోయిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది. గ్రామీణ అమెరికా ప్రజలు ట్రంప్‌ను ఏవిధంగా అధికారంలోకి తీసుకొచ్చారో ఈ బుక్‌లో వివరించారు. ఇక ఒహియో సెనేట్ సీటులో గెలుపు కోసం డేవిడ్ వాన్స్ ప్రయత్నిస్తున్నప్పుడు కూడా ఆమె తనవంతు సహకారం అందించారు. జేమ్స్ డేవిడ్ వాన్స్-ఉషా చిలుకూరి వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారి పేర్లు ఇవాన్(6), వివేక్(4), మిరాబెల్(2). రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా తన భర్త ఎంపికైన నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ.. మా జీవితాల్లో ఏ మార్పు రావాలని కోరుకోవడం లేదు. కానీ జేమ్స్‌పై నాకు నమ్మకం ఉంది. అతనంటే నాకు చాలా ప్రేమ. జీవితంలో ఏం జరుగుతుందో వేచిచూద్దాం' అని ఒక ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. మరో ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నేను మతపరమైన కుటుంబంలో పుట్టి పెరిగాను. నా తల్లిదండ్రులు హిందువులు. హిందుమతం వారిని మంచి తల్లిదండ్రులను చాలా మంచి వ్యక్తులుగా మార్చింది. అది చూస్తూ నేను పెరిగాను. జేమ్స్ వాన్స్ దేని కోసం ఆరాటపడుతున్నాడో నాకు. అది అతనికి సరైనదనిపించింది' అని ఆమె చెప్పారు. కాగా అమెరికా రాజకీయ వ్యవస్థలో భారతీయుల ప్రాబల్యం, మన సంస్కృతికి అక్కడి రాజకీయ నాయకులు ఇస్తున్న ప్రాధాన్యత ఎంతో తెలియజేస్తోంది.

ఉపాధ్యక్ష అభ్యర్థిగా ఒహాయో సెనేటర్ జె.డి.వాన్స్ పేరును ట్రంప్ ప్రకటించారు. మిడిల్‌టన్‌లో జన్మించిన జె.డి.వాన్స్ మెరైన్ విభాగంలో అమెరికాకు సేవలందించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాలకు బానిసయ్యారు. దీంతో వాన్స్ తాతయ్య దగ్గర పెరిగారు. ఒహాయో స్టేట్ యూనివర్సిటీ, యేల్ లా విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడయ్యారు. యేల్ లా జర్నల్‌కు సంపాదకుడిగా ఉన్నారు. ఆయన రచించిన 'హిల్‌బిల్లీ ఎలెజీ' పుస్తకం అత్యధికంగా అమ్ముడు కావడంతో పాటు సినిమాగా రూపొందింది. సాంకేతికత, ఆర్థిక రంగాల్లో ఆయన విజయవంతమైన వ్యాపారవేత్త కూడా. 39 ఏళ్ల వాన్స్ 2022లో అమెరికా సెనేట్‌కు ఎన్నికయ్యారు. మొదట్లో ట్రంప్ విధానాలను విమర్శిస్తూ వచ్చి చివరకు విధేయుడిగా మారారు. యేల్ లా స్కూల్‌లోనే ఉషా, జె.డి.వాన్స్ తొలిసారి కలుసుకున్నారు. 2014లో కెంటకీలో వారు వివాహం చేసుకున్నారు. ప్రత్యేకంగా హిందూ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవడం విశేషం.

ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత బిఆర్‌ఎస్‌కు లేదు

కొందరు ప్రోటోకాల్ లేకుండా బతకలేక పోతున్నారు

పార్టీలు మారడం అన్నది చాలా కామన్

కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్,జూలై16 (అక్షరంన్యూస్)

బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి సబితారెడ్డికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చామని.. ఆమెకు గౌరవం ఇవ్వకపోతే అడగాలని.. మర్యాద లోపం ఉంటే తప్పు పట్టాలని అన్నారు. మల్కాజ్‌గిరి ఈటల కార్యక్రమానికి వెళ్లకుండా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమానికి ఈటల తెరలేపారని చెప్పారు. గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రోటోకాల్ లేకుండా కొందరు బతకలేకపోతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక టెన్షన్ లేకుండా పని చేస్తున్నామని సెక్రటేరియట్ ఉద్యోగులు చెబుతున్నారని అన్నారు. పదేళ్లలో రేషన్ కార్డే దిక్కు లేదని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చామని కాలర్ ఎగరేసి చెప్పగలరా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వచ్చాకే రేషన్ కార్డులు ఇస్తున్నాం. పార్టీలు మారడం కామన్. ఇది సీరియస్ మ్యాటర్ కాదు. పాలిటిక్స్‌లో రాజకీయ పార్టీలు అత్తగారిల్లు, తల్లి గారిల్లు లాగా అయిపోయాయి. ఎమ్మెల్యేలు పార్టీ మారడాన్ని ప్రజలు కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. పార్టీ మార్పుపై మాట్లాడడం అవసరమే లేదు. కాంగ్రెస్ చరిత్రతో పోలిస్తే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ వయస్సు, అనుభవం చాల చిన్నది. పదేళ్ల అనుభవంలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ అ,ఆ లు కూడా నేర్చుకోలేకపోయారు. ప్రతిపక్షాలను గౌరవించేది కాంగ్రెస్ ప్రభుత్వమే. హరీష్‌రావు, కేటీఆర్‌లకు మతిమరుపు వచ్చినట్టుంది. వారు హాస్పిటల్‌కు వెళ్లి చెక్ చేయించుకోవాలి. నా ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మాట్లాడితే కేటీఆర్, హరీష్ రావులను పిచ్చోళ్లుగా అర్థం చేసుకుంటారు. రేవంత్ ఎంపీగా ఉన్నప్పుడు ఎప్పుడైనా ప్రోటోకాల్ పాటించారా? రేవంత్ విషయంలో ప్రోటోకాల్ పాటించని బీఆర్ఎస్ నేతలకు ప్రోటోకాల్‌పై మాట్లాడే అర్హత లేదు. కోమటిరెడ్డి, సంపత్ ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు కుట్ర చేసి అసెంబ్లీకి రానివ్వకుండా చేసినప్పుడు ప్రోటోకాల్ గుర్తుకురాలేదా? వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోవాలని ఆ పార్టీ నేతలే మొక్కుకున్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఓడిపోయిన ఎమ్మెల్యేతో హరీష్ రావు కొబ్బరికాయ కొట్టించాడు. సీఎం, మంత్రులను రోజూ చాలామందిని కలుస్తున్నారు' అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

పాస్‌బుక్ ఆధారంగానే రూ.2లక్షల రుణమాఫీ

➢ మొదటి పేజి తరువాయి

నోడల్ అధికారి నేతృత్వంలో రూ.2లక్షల రుణమాఫీ అర్హులను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించింది. రేషన్ కార్డు ప్రమాణికంగా ముందుగా స్వల్పకాలిక రుణాలను మాఫీ చేస్తామని చెప్పింది.. రేషన్ కార్డు లేని వారికి ఆధార్ కార్డు ప్రమాణికంగా రుణాలను మంజూరు చేయనున్నట్లు తెలిపింది. అయితే..రుణమాఫీ మార్గదర్శకాల విడుదల అనంతరం రాజకీయాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి.. షరతుల్లేకుండా రుణమాఫీ చేస్తామని చెప్పి ఇదేంటంటూ అటు బీఆర్ఎస్ .. ఇటు బీజేపీ .. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫైర్ అవుతున్నాయి.. రుణమాఫీ మార్గదర్శకాలతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తే.. రేషన్ కార్డు ప్రామాణికతపై ప్రతిపక్షాలు రైతులను రెచ్చగొడుతున్నాయని.. అర్హులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని అధికార పార్టీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ సైతం క్లారిటీ ఇచ్చారు. భూమి పాస్ బుక్ ఆధారంగానే కుటుంబానికి రూ.2లక్షల పంట రుణమాఫీ చేస్తామన్నారు. కేవలం కుటుంబాన్ని గుర్తించడానికి మాత్రమే రేషన్ కార్డు నిబంధన పెట్టామన్నారు. కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులతో ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జూలై 18న సాయంత్రంలోగా రైతుల రుణఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి.. అదే రోజు రైతు వేదికల్లో రుణమాఫీ లబ్దిదారులతో సంబరాలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు. రుణమాఫీ నిధులు పక్కదారి పట్టకుండా బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను ఇతర ఖాతాల్లో జమచేసుకుంటే బ్యాంకర్ల పైన కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం వెల్లడిచింది. ఇదిలావుంటే రుణమాఫీ మార్గదర్శకాలపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఆంక్షల పేరుతో రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందని.. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకోవడం సరికాదంటూ పేర్కొన్నారు. రేషన్ కార్డ్ తప్పనిసరి నిబంధనతో రైతులకు అన్యాయం జరుగుతుందని.. బీఆర్ఎస్ హయాంలో ఆంక్షల్లేకుండానే రుణమాఫీ చేసినట్లు తెలిపారు. షరతులు లేకుండా రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మొత్తంగా రుణమాఫీ ఎగ్గొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. పీఎం కిసాన్ నిబంధనలు వర్తింపుతో రైతులకు అన్యాయం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ రూల్స్‌తో సగం మంది రైతులకే మాఫీ జరుగుతుందన్నారు. రైతుల సంఖ్యను కుదించడమే..ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు అన్నారు.

ప్రభుత్వ భూముల కబ్జాపై మంత్రి ఆగ్రహం

➢ మొదటి పేజి తరువాయి

చేశారు. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ప్రాంతాల్లో రూ.కోట్లు విలువైన భూములను కబ్జాదారులు ఆక్రమించారని ఉన్నతాధికారులకు ఆయన లేఖ రాశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఫిర్యాదుతో అధికారులను మంత్రి శ్రీధర్‌బాబు అప్రమత్తం చేశారు. ఎమ్మె?ల్యే ఫిర్యాదును ప్రస్తావిస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఉదాసీనత ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, పురపాలక, పట్టణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ ఎండీ, హెచ్ఎండీఏ కమిషనర్లకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఖానామెట్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 41/14లోని 252.24 ఎకరాల భూమి ఉండగా 2008లో అప్పటి ప్రభుత్వం 180.13 ఎకరాలను హెచ్ఎండీఏకు కేటాయించింది. అందులో నుంచి 75 ఎకరాలను పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థకు హెచ్ఎండీఏ బదిలీ చేసింది. హుడా ఆధీనంలోని 105.13 ఎకరాలు, టీజీఐఐసీ యాజమాన్యం ఆధీనంలోని 75 ఎకరాల్లో అత్యధిక భాగం కబ్జాదారుల ఆధీనంలోకి వెళ్లిందని శ్రీధర్‌బాబు తెలిపారు. శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామంలోని 100, 101 సర్వే నంబర్లలోని 100 ఎకరాల భూమిపై కబ్జా యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజావసరాలకు ఉపయోగపడాల్సిన విలువైన ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఉన్నతాధికారులు ప్రణాళిక రూపొందించి తక్షణం రంగంలోకి దిగాలని సూచించారు. నిర్దిష్ట కాలవ్యవధిలో సమీక్షలు నిర్వహించి క్షేత్ర స్థాయి సిబ్బందికి బాధ్యతను నిర్దేశించాలని చెప్పారు. ఆక్రమణల సమాచారం ఉన్నా నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉచిత ఇసుకలో వేలు పెట్టొద్దు

➢ మొదటి పేజి తరువాయి

లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలన్నారు. శాఖల సంబంధిత అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి. మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నాం. ఈనెల 22 నుంచి ఐదు రోజుల పాటు అసెంబ్లీ

సమావేశాలు ఉంటాయి. పంటలబీమా పథకం అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తున్నాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసిందని చంద్రబాబు వివరించారు. కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగినట్టు సమాచారం. తండ్రి పౌరసరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, ఇంకో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ఈ ముగ్గురూ కలిసి బియ్యం రీ సైక్లింగ్ చేసి కిలో రూ.43కి ఎగుమతి చేశారని ఆక్షేపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలని నాదెండ్ల మనోహర్ తెలిపారు. వచ్చే మంత్రివర్గ సమావేశంనాటికి ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలని నిర్ణయించారు.

కేంద్ర బడ్జెట్ కార్యక్రమాలు షురూ

➢ మొదటి పేజి తరువాయి

అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ (గ్రాంట్స్),,÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బ్జడెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బ్జడెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

ఉగ్రదాడిలో నలుగురు సైనికుల వీరమరణం

➢ మొదటి పేజి తరువాయి

అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ (గ్రాంట్స్),,÷నాన్స్ బిల్స్ వంటి అన్ని 'యూనియన్ బ్జడెట్ మొబైల్ యాప్'లో చాలా సులభంగా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. సాధారణ ప్రజలకు కూడా ఈ యాప్ ద్వారా బ్జడెట్ చూసే వీలుంటుంది. ఇంగ్లీష్, హిందీలో ఉన్న ఈ యాప్‌ను ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవచ్చు. వెబ్ పోర్టల్ నుంచి కూడా యాప్ డౌన్ లోడ్ చేసుకునే వీలుంది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ముగిసిన తర్వాత అన్ని రకాల బ్జడెట్ డాక్యుమెంట్లు ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి. అతిపెద్ద దాడి ఇదేనని అధికారులు చెబుతున్నారు. గతవారం కథువాలో ఐదుగురు సైనికులు మరణించారని, ఆ తర్వాత ఇదే అతిపెద్ద ఎన్‌కౌంటర్ అని చెప్పారు. కాగా జమ్మూ ప్రాంతంలో తీవ్రవాదాన్ని నిర్మూలించేందుకు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ గత నెలలో ఆర్మీని కోరారు. దీంతో బలగాలు రంగంలోకి దిగి జ్జలెడ పడుతూ ఉగ్రమూకలను ఏరివేస్తున్నాయి.

నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసిన పేరం కిషన్

చొప్పదండి /కరీంనగర్, జులై 16 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండలములోని రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సింగసాని వెంకటేష్ (తండ్రి పేరు కొమురయ్య) అనారోగ్యం (కాన్సర్ వ్యాధి) తో ఇటీవల మరణించారు. వెంకటేష్ తల్లి కూడా కొన్ని రోజుల క్రితం చనిపోయారు. తండ్రి ఒక్కరే ఉన్నాడు. ఈ నిరుపేద కుటుంబాని కి తనవంతుగా రాగంపేటకు చెందిన పేరం కిషన్ తన తల్లిదండ్రులు క్రి. శే పేరం గంగమ్మ పేరం-బక్కయ్య, భార్య క్రి.శే పేరం విజయలక్ష్మి ల జ్ఞాపకర్థం పేరం కిషన్ ,వారి కుమారుడు-కోడలు పేరం సురేందర్ -సౌజన్య లు రాగంపేట బీఆర్ఎస్ నాయకులు రాజేశం చేతుల మీదుగా ఈ నిరుపేద కుటుంబానికి చెందిన సింగసాని కొమురయ్య కి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 14 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, సింగసాని కొమురయ్య, జక్కి కుమార్, సింగసాని సంతోష్,అశోక్,దురుమట్ల తిరుపతి,కొమురయ్య,పోచయ్య, అమరగని కొమురయ్య,దీకొండ రమేష్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వెదురుగట్ట లో అమ్మ మాట - అంగన్వాడీ బాట

చొప్పదండి/ కరీంనగర్,జులై 16 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని వెదురుగట్ట లోని అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని, ప్రైవేట్ స్కూల్ కు పంపించొద్దు అని చెప్పినారు. ఈ కార్యక్రమం లో వెదురుగట్ట హైస్కూల్ ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎం సీఎచ్ లక్ష్మి, జీ. రమ,అంగన్వాడీ సెంటర్ టీచర్ సి.ఎచ్. లక్ష్మి నర్సమ్మ, అంగన్వాడీ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముగిసిన ఆషాఢ గుప్త వారాహీ నవరాత్రులు

రాజశ్యామలా పూజా పీఠం లో గత 4 సంవత్సరాలుగా -నిర్వహిస్తున్న ఆషాఢ గుప్త వారాహీ నవరాత్రులు

చొప్పదండి /కరీంనగర్, జులై 16 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో గల శ్రీ రాజశ్యామలా పూజా పీఠం లో గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఆషాఢ గుప్త వారాహీ నవరాత్రులు ముగిశాయి , పీఠవ్యవస్థాపకులు ,శ్రీ విద్యోపాసాకులు బ్రహ్మ శ్రీ పోలోఝు చరణాచార్యులు చేత అత్యంత వైభవంగా మహా వారాహీ రూపంలో పూజలందుకొన్నది ,చివరి రోజున అమ్మవారికి శ్రీ వారాహీ స్నపన, మూలమంత్ర అనుష్ఠానం, వారాహీవిద్యా పారాయణములు, శ్రీ వారాహీ ఆవరణార్చన, సహస్రనామార్చన, వారాహీవిద్యా హోమం, దశ వారాహీ హోమము, నీరాజన మంత్రపుష్పములు, దర్బారు సేవ నిర్వహించారు. స్త్రీలు లలితా పారాయణం చేశారు. అనంతరం ఆశీర్వచనం ,తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురప్రముఖులు , భక్తులు అధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా జీవించాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు.

కొలిమికుంట లో అమ్మ మాట - అంగన్వాడీ బాట

కొలిమికుంట లోని ఒకటవ అంగన్వాడీ సెంటర్ లో
జరిగిన అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం

చొప్పదండి/ కరీంనగర్,జులై 16 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లోని కొలిమికుంట లోని ఒకటవ అంగన్వాడి సెంటర్ లో అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి స్కూల్ కు పంపించాలని, ప్రైవేట్ స్కూల్ కు పంపించొద్దు అని చెప్పినారు. ఈ కార్యక్రమం లో కొలిమికుంట ఒకటవ అంగన్వాడీ సెంటర్ టీచర్ బీ. మల్లీశ్వరి, అంగన్వాడీ పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆదాయ పన్ను ఎగవేతదారులపై చర్యలు

ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్

ఖమ్మం /తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్)

ఆదాయ పన్ను ఎగవేత దారులపై చర్యలుంటాయని ఖమ్మం ఆదాయపన్ను అధికారి ఉమామహేశ్వర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీడీవో లకు ఆదాయపన్ను రిటర్న్ దాఖలుపై ఆదాయపన్ను అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపన్ను అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఆదాయపన్ను ముఖ్య ఆదాయ వనరులని, ఆదాయపన్ను క్రింద వసూలయ్యే ప్రతి పైసా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కొరకు ఖర్చవుతుందన్నారు. త్రైమాసిక టీడీఎస్ దాఖలు తప్పనిసరి అని ఆయన అన్నారు. వేతన ఆదాయం కొరకు ఫారం 24క్యూ, వేతనేతర ఆదాయం కొరకు ఫారం 26క్యూ లో టీడీఎస్ లు సమర్పించాలన్నారు. డీడీవోలు క్రిడెన్షియల్ ను రహస్యంగా ఉంచాలని, ఎవ్వరికీ షేర్ చేయవద్దని ఆయన తెలిపారు. బోగస్ పత్రాలతో ఆదాయపన్ను ఎగవేతదారులపై ప్రాసిక్యూషన్ తో పాటు, పెనాల్టీ అధిక మొత్తంలో ఉంటుందని, కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఆదాయపన్ను రిటర్న్ ఫారం 16 ను జూన్ 15 లోగా అందజేయాలన్నారు. కార్యక్రమంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీడీవోలకు ఆదాయపన్ను కు సంబంధించి రిటర్న్, త్రైమాసిక, వార్షిక రిటర్న్ ఎప్పుడు సమర్పించాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదాయ పన్ను అధికారి చైతన్య, వివిధ శాఖల డీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ మాట .. అంగన్వాడి బాట

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జూలై 16, అక్షరం న్యూస్.

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ కొత్తపేట అంగన్వాడి కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాల నుండి విద్యార్థులతో పాటు పిల్లలు, తల్లులతో కలిసి ఐ.సి.డి.సి సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. చిన్నపిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన మంచి ఆహారాన్ని అమ్మను మరిపించే విధంగా వండి పెట్టడం జరుగుతుందని, ఆటపాటలతో చిన్నారులకు ప్రి స్కూల్ విద్యను అందిస్తామని తెలిపారు. చిన్ననాటి నుండి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ మెలికలను నేర్పిస్తామని, అంగన్వాడి కేంద్రాల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు బరువులను తూకం వేసి వారికి ఎలాంటి పోషక ఆహారాలను అందించాలో తల్లితండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ చిట్టి చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఆకుల విజయలక్ష్మి కల్లేపల్లి సుగుణ మంద సులోచన పాఠశాల ఉపాధ్యాయులు తో పటు పలువురు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మొహర్రం వేడుకలు

కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 16 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండల మల్లాపూర్ గ్రామంలో మంగళవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ, ముస్లింలంతా కలిసికట్టుగా ఈ మొహర్రం పండగలో పాల్గొన్నారు. ఆనవాయితీగా వస్తున్న ఈ మొహర్రం వేడకల్లో గ్రామ మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు గోడ గడియారాల వితరణ.

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), జూలై 16, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ లోని కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న బి .శైలజ తన తండ్రి కీ.శే.గర్రెపల్లి రామచందర్ జ్ఞాపకార్థం, తల్లి గర్రెపల్లిలక్ష్మీ చేతుల మీదుగా గోడ గడియారాలను విద్యార్థినుల అవసరాలకు గాను సేవా దృక్పథంతో పంపిణి చేశారు. విద్యార్థినుల అవసరాలను గుర్తించి గడియారాలు అందించిన ఉపాధ్యాయురాలు శైలజ ను పాఠశాల బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం.స్వప్న, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవంతో రాష్ట్రాన్ని సస్యసామలం : మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 16/ అక్షరం న్యూస్ : సీఎం రేవంత్‌రెడ్డి వన మహోత్సవం కార్యక్రమంతో రాష్ట్రాన్ని సస్యసామలం చేసేందుకు పూనుకున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంటింటికి తిరిగి ఆరు మొక్కలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. వృక్షసంపదను పెంపొందిస్తేనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమిషనర్ శరత్‌చంద్ర, కార్పొరేటర్లు, శ్రీనాథ్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అవగాహన కై విద్యార్థుల పొలం బాట

సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా)జులై 16, అక్షరం న్యూస్.

ఆహారం ఉత్పత్తికి రైతుల శ్రమను ప్రత్యక్షంగా చూసేందుకు పట్టణం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఐదో తరగతి విద్యార్థులు మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ మాట్లాడుతూ, తరగతి గదులకే విద్యార్థులు పరిమితం కాకుండా, వ్యవసాయ జీవనం, తమ ప్రాంతంలో పండే పంటల పై

క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడానికి పంట పొలాలకి తీసుకెళ్లామని, తెలిపారు. పిల్లలకు ప్రత్యక్షంగా వరి నాటు వేసే విధానాన్ని చూపించామని, అనంతరం విద్యార్థులు పొలంలో స్వయంగా నాట్లు వేశారని తెలిపారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మనం తినే అన్నం ఎలా వస్తుంది అనే విషయంపై తమ ఐ.పి.ఎస్ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమం ద్వారా తెలుసుకున్నామని, విద్యార్థిని క్రితిక స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీఆర్ ఎస్ నాయకులకు అభివృద్ధి పనులు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మైలారం ప్రదీప్‌కుమార్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 16/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ రెండవ వార్డు కౌన్సిలర్ రేఖాయాదగిరి పని తీరు చూస్తుంటే కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా లేక బీఆర్ ఎస్ పార్టీలో ఉన్నారా అనే అనుమానం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లిలో చేపడుతున్న అభివృద్ధి పనులలో కాంగ్రెస్ నాయకులకు ఎలాంటి సమాచారం లేకుండా బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో పని చేయడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ.. ఇటివల రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తో పాటు రెండవ వార్డు కౌన్సిలర్ యాదగిరి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారని, కానీ అభివృద్ధి పనుల విషయాన్ని కాంగ్రెస్ నాయకులకు తెలుపకుండా బీఆర్ ఎస్ నాయకులు ఎలా చెబుతారన్నారు. పార్టీలో ఇలాంటి చర్యలు సరైనవి కావని, ఈ మేరకు సీఎం రేవంత్‌కు విషయాన్ని తెలియజేస్తామని వెల్లడించారు.

బీజేఎంసీ ఫీల్‌గుడ్ హెూమ్స్‌లో రోడ్డుపై అడ్డుగా పెట్టిన కార్లను తొలగించాలని ప్రతాప్‌రెడ్డి వెంచర్‌వాసుల డిమాండ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 16/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఫీల్ గుడ్ హెూమ్స్ లో రోడ్డులో కారు అడ్డంగా పెట్టి దౌర్జన్యం చేస్తున్నారని ప్రతాప్ రెడ్డి వెంచర్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఉండే కొంతమంది వ్యక్తులు ప్రతాప్ రెడ్డి వెంచర్ లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. దీంతో ప్రతాపరెడ్డి వెంచర్ లోకి వెళ్లలంటే పెద్ద సంకటంగా మారిందని వెంచర్ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు వచ్చి ఫీల్ గుడ్ హెూమ్స్ కాలనీవాసులు అధికారులు సైతం బెదిరిస్తున్నారని వెల్లడించారు. కార్పొరేషన్ ఉన్నత అధికారులు స్పందించి రోడ్డులో అడ్డంగా పెట్టిన కారును తొలగించాలని వారు కోరారు.

ప్రజలు స్వచ్ఛందంగా వన మహెూత్సవంలో పాల్గొనాలి : నార్సింగి మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 16/ అక్షరం న్యూస్ : ప్రజలు స్వచ్ఛందంగా వన మహెూత్సవంలో పాల్గొనాలని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వనమహెూత్సవం నేపథ్యంలో 3, 4 వార్డులలో ఇంటింటికి తిరిగి మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజలు మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. అందుకు ప్రభుత్వమే మొక్కలు ఇంటింటికి అందిస్తుందని వాటిని సంరక్షించే కనీస బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వైస్ చైర్మెన్ విజయ్ బాబు, 4 వ వార్డు కౌన్సిలర్ దుర్గేష్ యాదవ్, ప్రవీణ్ కుమార్, కమీషనర్, డీఈ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ లో అమ్మ మాట..అంగన్వాడీ బాట

కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 16 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా రెండవ సెంటర్ లో అంగన్వాడి టీచర్ స్వరూప ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ స్వరూప మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలను అంగన్వాడీ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల సకాలంలో ఎదుగుదలకు గర్భిణీ స్త్రీల జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, ఆశా కార్యకర్త, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఎన్టిపిసి టౌన్షిప్ లో సీ టైప్ క్వార్టర్ ల తాళం పగలగొట్టి బంగారం చోరీ...

టౌన్ షిప్ లో పోలీసులు ప్రత్యేక దృష్టి... అన్ని కోణాల నుంచి దర్యాప్తు

జ్యోతి నగర్ జులై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్ టి పి సి టౌన్షిప్ లో సీ టైప్ క్వార్టర్లో డాక్టర్ శైలేందర్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి బంగారు నగలు ఎత్తుకుపోయారు. సోమవారం తెల్లవారుజామున టౌన్షిప్లో హల్చల్ చేసిన ఇద్దరు దొంగలే ఈ ఘాతకానికి పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇంటికి వచ్చిన డాక్టర్ చోరీ ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్టిపిసి పోలీసులు వేలిముద్రల నిపుణులను రప్పించారు. పోలీస్ జాగిలాలను తీసుకొచ్చి పరిశోధించారు. సుమారు ఎనిమిది తులాల బంగారం చోరీ అయినట్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సోమవారం తెల్లవారుజామున సీసీ కెమెరాలో ఇద్దరు దొంగలు మంకీ క్యాప్ ధరించి చేతికి బ్లౌజులు వేసుకొని చేతుల పలుగు తో పలు ఇల్లు దొంగతనానికి ప్రయత్నించారు. సీసీ కెమెరాలకు దొరకకుండా తప్పించుకున్నారు. నిరంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య గేటులోకి అనుమతి లేకుండా ఎవరూ ప్రవేశించకుండా నిగా ఉండే టౌన్షిప్ ల

చోరీ జరగడం చర్చనీయాశమైంది. ఎన్టిపిసి యాజమాన్యం కూడా సీరియస్ గా తీసుకుంది. టౌన్షిప్ లోపలికి వచ్చి ధైర్యంగా తెల్లవారుజాము వరకు ఉండి దొంగతనం చేయడానికి అవకాశం ఎవరికీ ఉందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జూలై 16 : మండలంలోని ఖిలాషాపురం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో ఒక అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నదని అర్హులైన వాళ్ల దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి ఎం సునీత ఒక ప్రకన లో తెలిపారు. ఈ అసిస్టెంట్ కుక్ పోస్ట్ కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడం జరుగుతుందన్నారు. ఏడవ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన రఘునాథపల్లి మండలానికి చెందిన మహిళలు ఈనెల 19న సాయంత్రం నాలుగు గంటల లోపు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7893405035 నెంబర్లలను సంప్రదించాలని కోరారు

నర్సాపూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట

మెదక్, బ్యూరో, నర్సాపూర్, జూలై, 16(అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా నర్సాపూర్ లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పాల్గొని జండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పంబాల బిక్షపతి కౌన్సిలర్స్ రామ్ చందర్ ఆంజనేయులు గౌడ్ ఎరుకల యాదగిరి సంఘసాని సురేష్ అంగన్వాడి టీచర్ సూపర్వైజర్ సరళ అన్నపూర్ణ వరలక్ష్మి మంజు రేణుక పుష్ప స్వాతి హైమావతి ఎం మంజుల స్వప్న మేనేజర్ మధుసూదన్ వార్డ్ ఆఫీసర్స్ ఉదయ్ పరశురాం రెడ్డి ఆంజనేయులు దుర్గేష్ రణదీప్ శైలజ శోభారాణి విజయలక్ష్మి నాయకులు శ్రీశైలం యాదవ్ మల్లేష్ భూషణం మున్సిపల్ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

అలుగు ప్రవాహానికి అడ్డుగా మోరం..

పొలాలు మునుగుతాయంటూ రైతుల ఆందోళన

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జూలై 16: చెరువు అలుగు ప్రవాహానికి అడ్డుగా మొరం పోయడం వల్ల నాటేసిన పొలాలు నీట మునుగుతాయని మండలంలోని పలువురు రైతుల ఆందోళన చేసిన సంఘటన మండలంలోని ఫతేషాపూర్ శివారులోని రోడ్డవద్ద మంగళవారం చోటు చేసుకుంది. మొరం పోసిన వద్ద బాధిత రైతులు ఆందోళన చేయగా వారికి గ్రామ మాజీ సర్పంచ్ లు గాజులపాటి మహేందర్, ఎండీ హయతలీ, అక్కనపల్లి సత్యనారాయణలు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా బాధిత రైతులు లోడె నర్సయ్య తదితరులు మాట్లాడుతూ గ్రామంలోని తాళిం చెరువు అలుగు పడితే పొలాల మీదుగా నీరు వెళ్తుంది. రియల్టర్ భూమిని విక్రయించిన ఓ రైతు పొలాల కింద వాగుపై మీటరుకు పైగా ఎత్తులో మోరం పోయడంతో ప్రవాహానికి అడ్డుగా మారి నీరు నిలిచి పొలాలు మునిగే అవకాశం ఉందని వాపోతున్నారు. అరరాత్రి సమయంలో దొంగ చాటుగా మొరం పోస్తున్నారని వాపోయారు వావ్ కు అడ్డంగా మొరం పోసిన వారిపై పైన చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరారు కార్యక్రమంలో మోహన్, వీరోజి, గంగపురం ఉప్పలయ్య, అబ్బసాని నరసయ్య,

తల్లాడ మండలంలో ప్రాథమిక వైద్య శిబిరాలు ఏర్పాటు..

ఖమ్మం/ తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్)

తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 8 గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు వైద్యాధికారి రత్న మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుతం విస్తృతంగా వర్షాలు పడటం వల్ల ఇంటి పరిసరాలలో పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి దోమలు వృద్ధి చెంది అక్కడక్కడ జ్వరం కేసులు నమోదవుతున్నందువల్ల ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రజలకు ఈ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆరోగ్య శిబిరములు నిర్వహించారు. అక్కడికి వచ్చిన ప్రజలకు చిరు వ్యాధులకు చికిత్స చేశారు. అదేవిధంగా ప్రజలకు మన ఇంటి పరిసరాలలో అనగా పాత టైర్లు, కుండలు, జాడీలు, కూలర్లు, కూల్ డ్రింక్ సీసాలు మొదలైన వాటిలో వర్షపు నీరు చేరి దోమలు వృద్ధి చెందుతున్నాయి. మన ఇంటి పరిసరాలలో ఇలాంటివి లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా మురికి కాలువలో చెత్తాచెదారం మట్టి మొదలైనవి ఉండటంవల్ల కాలంలో కూడా నీరు ప్రవహించకుండా ఎక్కడికి అక్కడే నిలిచిపోతున్నాయి. తల్లాడ మండలంలో బాలపేట, అన్నారుగూడెం ,గొల్లగూడెం, రెడ్డిగూడెం, కొత్త వెంకటగిరి ,తెలగవరం, లక్ష్మీపురం కలకొడుకుమ గ్రామాలలో ఈ యొక్క వైద్య శిబిరంలో నిర్వహించడం జరిగినది ఈ శిబిరములలో వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ ,గోపి మహేష్ కుమార్, విజయ్, నీష్మతో పాటు హెల్త్ సూపర్వైజర్లు పెద్ద పుల్లయ్య భద్రమ్మ, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వైరాలో అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమం..

ఖమ్మం/ వైరా జూలై 16 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మధిర ప్రాజెక్టు సెక్టార్ 1,8 అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ ఏ సి డి పి ఓ ధనమ్మ, మున్సిపాలిటీ చైర్మన్ జైపాల్, సెక్టార్ సూపర్ వైజర్ మాలతి ఆధ్వర్యంలో చిన్నారులకు అమ్మ మాట - అంగన్ వాడి బాట అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిడిపిఓ ధనమ్మ మాట్లాడుతూ అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ఈనెల 16వ తేదీ వరకు అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా అంగన్వాడీ టీచర్స్ పి అనిత, అన్నపూర్ణ, రాధా, సుజాత, మనీ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

రహదారులు లేని బురదదారుల వెంట...

అడవిబిడ్డలను పలకరించి.. పోడురైతులతో మాట్లాడేందుకు... ట్రాక్టర్ లో తరలివెళ్ళిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య...

మహబూబాబాద్ /గార్ల /జులై 16/అక్షరం న్యూస్...

పోడు ప్రజలకు తోడుగా, ఏజెన్సీ పల్లెలకు వెళ్లి పలుకరించిన కోరం.

సమస్యల పరిష్కారం కై ప్రజా ప్రభుత్వం లో భాగస్వామ్యం కావాలన్నా ఎమ్మెల్యే. ట్రాక్టర్ స్వయంగా నడిపిన బయ్యారం పిఏసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లాప్రధానకార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, మండలపార్టీ అధ్యక్షులు ముసలయ్య, పార్టీ నాయకులు శ్రీనివాస్ తదితరులు.

తల్లాడలో ప్రధాన రహదారుల వెంట వర్షపు నీరు..

- **ఎక్కడపడితే అక్కడ కుప్పల తిప్పలుగా వ్యర్థాలు..**
- **ఏ వీధిలో చూసినా పిచ్చి మొక్కలతో డ్రైనేజీలు దర్శనం..**
- **ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న తల్లాడ అధికారులు..**
- **మంత్రులు, ఎమ్మెల్యే ఆదేశాలను బేఖతరు చేస్తున్న అధికారులు..**

ఖమ్మం/తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్)

వేలకు వేలకు వేలు జీతాలు తీసుకుంటూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను, వారి సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు తూతూమంత్రంగా విధులు నిర్వహిస్తూ కార్యాలయ గదులకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వాలు గ్రామాల్లో మెరుగైన వాతావరణ, పరిశుభ్రత కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ వాటిని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పారిశుద్ధ్య పరిశుభ్రత కోసం ప్రత్యేక ట్రాక్టర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, మిగతా వర్కర్లు ఉన్నప్పటికీ గ్రామాల్లో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తుంది. వర్షాలు కురుస్తుండటంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచి దోమలు, ఈగలు స్వైర వ్యవహారం చేస్తున్నాయి. ఇటువల్ల ప్రజలు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా లాంటి వ్యాధులు బారిన పడిన సంఘటనలో అనేకు ఉన్నాయి. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాల్సిన అధికారులు వారి కార్యాలయాలకే పరిమితమై ప్రజలకు సమాధానం కూడా చెప్పలేని దుస్థితి నెలకొంది. పాగింగు, బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు చర్యలు తీసుకోవాల్సిందిపోయి వాటిని పట్టించుకోకుండా నిమ్మక నేరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందునా మంత్రులు, ఎమ్మెల్యే ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ వారి ఆదేశాలను కూడా ఖతారు చేయకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా, మండల అధికారులు తీరు మార్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

అత్యద్భుతంగా స్వ"రూపమే" చెక్కుతారు..

బొమ్మలు, విగ్రహాల తయారీకి ప్రసిద్ధి మంగాపురం కేంద్రం..

దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆర్డర్లపై సరఫరా...

తనికెళ్లలో 40 అడుగుల స్వరూపము ఎత్తులోనే ప్రధమం..

అనతికాలంలోనే పేరు, ప్రఖ్యాతలు పొందిన ఆంటోని రెడ్డి ఆర్ట్ స్టూడియో..

ఖమ్మం/తల్లాడ జూలై 16 (అక్షరంన్యూస్)

వారు స్వరూపము, విగ్రహము, బొమ్మలు తయారు చేస్తే శిల్పం చెక్కినట్లే ఉంటుంది. ఆధునిక టెక్నాలజీతో పాటు నవ, యువ తరంగా ఉండేవిధంగా నైపుణ్యత కలిగిన వారిచే బొమ్మలు తయారు చేయిస్తారు. వారుచేసిన బొమ్మలు అచ్చుగుద్దినట్లు రూపమే ఉంటున్నట్లుగా కనిపిస్తుంది. అంతా అత్యాధునిక టెక్నాలజీ కలిగిన విగ్రహాల తయారీ కేంద్రం ఖమ్మంజిల్లా తల్లాడ మండలం మంగాపురం అడ్డరోడ్ లో ఆంటోని రెడ్డి ఆర్ట్ స్టూడియో పేరుతో బొమ్మల కంపెనీ ఏర్పాటు చేశారు.

కథోలిక సాంప్రదాయ స్వరూపములు..

ప్రధానంగా కథోలిక సాంప్రదాయ స్వరూపములు చేస్తారు. 2 అడుగుల నుండి 80 అడుగుల వరకు అద్భుతమైన విగ్రహాలు చేయడం ప్రసిద్ధి. 14 స్థలములు, గ్రోటోలు, కల్వరి కొండలను బైబిల్ ఆధారంగా కట్టడములను నైపుణ్యం గల వారిచే అద్భుతంగా తయారుచేస్తారు.

మహనీయుల, నాయకుల విగ్రహాలు సైతం..

దేశంలో ప్రసిద్ధిగాంచిన సంఘసంస్కర్తల, మహనీయుల, రాజకీయ నాయకుల విగ్రహాలను తయారు చేయబడును. అదేవిధంగా ఇళ్లల్లో, ప్రధాన కూడళ్ళ పెట్టుకునే విధంగా ఫోటో ఇస్తే ఏ విగ్రహమైన అచ్చుగుద్దినట్లు చక్కడం వీరి నైపుణ్యత..

తనికెళ్లలో 45 అడుగుల స్వరూపం వీరి ప్రతిభే..

ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలంలోని తనికెళ్ళ ప్రధాన రహదారి పక్కన 40 అడుగుల యేసుక్రీస్తు స్వరూపాన్ని ఇక్కడ తయారుచేసినవే. దేశంలోనే ఈ స్వరూపం ప్రత్యేక ప్రాముఖ్యత గాంచినదిగా పేరు పొందింది.

మూడు రకాలుగా బొమ్మలు తయారీ..

మూడు రకాల బొమ్మలను ఇక్కడ తయారు చేయడం జరుగుతుంది. సిమెంట్, ఫైబర్, ప్లాస్టర్ ఆఫ్ ది ప్యారిస్ తో బొమ్మలు తయారు చేయబడును.

ఆర్డర్లపై వివిధ రాష్ట్రాలకు సరఫరా..

ఆర్డర్లపై దేశంలోని వివిధ రాష్ట్రాలకు విగ్రహాలను సరఫరా చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 25 అడుగుల విగ్రహాలు గుంటూరు జిల్లా ఫిరంగిపురం, 10 అడుగుల విగ్రహాలు హైదరాబాద్ ఆర్డర్ ఉండటం వల్ల తయారుచేసి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

నైపుణ్యత గల వర్కర్లు..

రాజమండ్రి, కేరళ రాష్ట్రాలకు చెందిన వర్కర్లచే విగ్రహాలు, స్వరూపములు తయారు చేస్తున్నారు. ఏ మోడల్ చేయాలన్నా అందంగా వచ్చే విధంగా చేయడం జరుగుతుంది.

ఆర్డర్ చేస్తే వెంటనే పంపిస్తాం.. తయారీ నిర్వాహకులు బాసాని దిలీప్ రెడ్డి..

ఏ రాష్ట్రానికి చెందిన వారైనా తమకు ఫలానా బొమ్మ కావాలని ఆర్డర్ చేస్తే వెంటనే పంపిణీ చేస్తామని తయారీ అధినేత న బాసాని దిలీప్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే పలు రాష్ట్రాలకు ఇక్కడ నుంచి సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. బొమ్మను పట్టి రేట్లు ఉంటాయని, ఈ ప్రాంత పరిధిలోని వారందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విగ్రహాలు ఆర్డర్ కావలసినవారు సెల్ 92811 45557కు సంప్రదించగలరు.

చిన్నారి నిహన్యా ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..

ఖమ్మం/ వైరా జూలై 16 (అక్షరంన్యూస్)

వైరా పట్టణానికి చెందిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ నియోజకవర్గ రిపోర్టర్ అక్కిశెట్టి రవితేజ, ప్రియాంక, దంపతుల కుమార్తె అక్కిశెట్టి నిహాన్య మొదటి పుట్టినరోజు వేడుకలను కమ్మవారి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి ,కట్ల సంతోష్, దార్ల రాజశేఖర్, మల్లు రామకృష్ణ మున్సిపల్ కమిషనర్ వేణు ఎస్సై భాగ్యరాజు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు, కాపా మురళీకృష్ణ,ఉంద్రు శ్యాంబాబు,లగడపాటి ప్రభాకర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్ట కృష్ణార్జున మున్సిపల్ వైస్, ముళ్ళపాటి సీతారాములు జిల్లా కోఆప్షన్ మెంబర్ లాల్ మొహమ్మద్ , పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, చింత నిప్పు రాంబాబు ,ధార్నా రాశేఖర్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కొత్తగూడెం టూ టౌన్ ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన షాహినా

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జూలై.16/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం టూ టౌన్ ఎస్ఐ గా షాహినా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రాజేష్ బదిలీపై బూర్గంపాడు కు వెళ్ళగా ఆయన స్థానంలో విఆర్ గా విధులు నిర్వహిస్తున్న షాహినా కొత్తగూడెం టూ టౌన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ షాహీనా మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో శాంతిభద్రతలకు పరిరక్షణకు కృషి చేస్తామని , జూదం, అక్రమ మద్యం తదితర అసాంఘిక కార్యపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, మండలంలోని ప్రజలు అందరు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై షాహిన ను టూ టౌన్ సీఐ రమేష్ కుమార్, స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు 30,000/- విలువ గల జ్యూట్ బ్యాగ్ లు పంపిణీ...

ఖమ్మం/ వైరా జూలై 16 (అక్షరంన్యూస్)

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్ తోటకూర అద్వర్యం లో పర్యావరణ పరిరక్షణ (ప్లాస్టిక్ నివారణ) లో భాగం గా లగడపాటి చెంచయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు లయన్ లగడపాటి ప్రభాకరరావు లక్ష్మీ రాజ్యం 6 వ వార్డ్ కౌన్సిలర్ ఆర్థిక సహాయం తో 6 వ వార్డ్ లో లోని ప్రజలు అందరికీ అందించారు. ఈ సందర్భం గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి చెప్పి జ్యూట్ బ్యాగ్ లు అందరు వినియోగించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమములో జి ఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, జెసి ఉంద్రు వరలక్ష్మీ, లగడపాటి కృపావతి, కాపా గోపాలరావు, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, జాలా మహాలక్ష్మి దేవభక్తుని రవీంద్ర చెరుకూరి శ్రీనివాసరావు, సిహెచ్ వెంకటేశ్వరావు, రామ స్వామి, గూడపాటి సూర్యం, రాజారావు, దేవభక్తుని విజయలక్ష్మి, మీరా, బీ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ అధికారుల అండదండలతో బోర్డును తొలగించిన కబ్జా కోర్లు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

జఫర్ గడ్, జులై16, అక్షరంన్యూస్ : మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలాన్ని సూచిక బోర్డులను ఆర్టీసీ అధికారుల అండదండలతో బోర్డులను ధ్వంసం చేసినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ స్థలంలో ఏర్పాటుచేసిన సూచిక బోర్డులను కబ్జా కోర్లు దాంసం చేశారు.స్థలాన్ని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ స్థలాన్ని కబ్జాకోర్లు స్వాధీనం చేసుకోవడానికి ఆర్టీసీ సంబంధిత అధికారులు సహకరించడంతో ఆర్టీసీ స్థల బోర్డులను ధ్వంసం చేసినట్టు పేర్కొన్నారు.ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం వల్ల, ఆర్టీసీ సంబంధిత స్థలాన్ని కబ్జా చేసుకోవడానికి కబ్జా కోర్లు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.దీనికి తోడు ఆర్టీసీ అధికారులు వారికి సహకరిస్తూ స్థలాన్ని వారికి అప్పజెప్పడానికి పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి ఆర్టీసీ అధికారులకు చెప్పి ఆర్టీసీ స్థలాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ స్థలానికి ప్రహరీ కూడా నిర్మించాలని కోరారు. ఆర్టీసీ స్థలానికి ఆర్టీసీ అధికారులు కానీ, ప్రభుత్వం గానీ వారం రోజులలో ప్రహరీ గోడ నిర్మించి, ఆర్టీసీ స్థలాన్ని కాపాడని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేసి పేద ప్రజలకు పంచుతామని ఆర్టీసీ అధికారులకు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులుకాట సుధాకర్, నల్ల తీగల శ్రీను, యాదగిరి, నరసింగం ఎల్లయ్య, అన్ సాయిలు, ఎన్ .యాకయ్య, సారంగం తదితరులు పాల్గొన్నారు.

మనసున్న మహారాజు మారుజోడు(దాదా)జన్మదిన వేడుకలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) జులై 16: మండల కేంద్రానికి చెందిన మనసున్న మహారాజు, జెడ్పిటిసి మారుజోడు రాంబాబు (దాదా)జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్లో లో ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సంఘాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాంబాబుకు బోకె అందించి శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు విమోచన మాజీ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న మాట్లాడుతూ రాంబాబు పేద కుటుంబం నుండి అంచలంచలుగా ఎదిగా మండల ప్రజల మన్ననలకు పొందిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. మండలంలోని ఏ గ్రామం లోనైన పార్టీలకు, ఆతీథంగా ఎవ్వరికైన ఏదేని కష్టం వస్తే నేనున్నాను అంటు అందరికి సహాయం చేసే మన్నసున్న గొప్ప వ్యక్తి రాంబాబు అని కొనిడాయారు. రాంబాబు ఇలాంటి పుట్టిరోజు వేడుకలు మరెన్నో జరుపుకొని మరిన్ని ఉన్నతమైన పదవులు అవరోంచాలని ఆ దేవున్ని ప్రార్దిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు మత గురువులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందజేశారు రాంబాబు యువసేన ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ,ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ ఫోరం మాజీ జిల్లా అద్యక్షులు బొల్లం అజయ్, జనగామ రైస్ మిల్లు అసోసియేషన్ అధ్యక్షుడు బెలిదె వెంకన్న, నాయకు లు చింతకుంట నరేందర్ రెడ్డి, అన్నం బ్రహ్మారెడ్డి, మేకల నరేందర్, పోకల శివకుమార్, నామాల బుచ్చయ్య, పెండ్లి మల్లారెడ్డి, చెంచు రమేష్, లోనే శ్రవణ్, రాంబాబు యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్,సుల్తాన్ నర్సింహ్మారెడ్డి, నీలం యువరాజ్, రాసమల్ల కొమురయ్య, గాదె రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

మానవ సేవే.. మాధవ సేవ

నిరుపేదలకు చేయూతగా పెద్ది వెంకటనారాయణ

హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 16(అక్షరం న్యూస్):

నిరుపేద కుటుంబాలకు చేయూతనందిస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్న పెద్ది వెంకటనారాయణ. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో గత కొంతకాలంగా నిరుపేద కుటుంబాలకు తోచిన సాయం అందిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం భీమదేవరపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పుల్ల రాజయ్య, మాచర్ల రజిని, మోకానపల్లి వీరలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఇందులో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, నాయకులు చంద్రశేఖర్ గుప్తా, ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవి, తాళ్లపల్లి సదానందం, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, సాతురి వెంకటయ్య, ఎలకపల్లి శ్రీహరి, పచ్చునూరి కరుణాకర్, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, శ్రీనివాస్, రాజేష్, కృష్ణ తదితరులు ఉన్నారు.

21 న హైదరాబాదులో..ట్రాంజాక్షనల్ అనాలిసిస్ లో శిక్షణ

జ్యోతి నగర్ జులై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్దే ధ్యేయంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని సంఘ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్, స్థానిక మోటివేటర్ మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ సభ్యుల నైపుణ్యాల పెంపుదలకోసం నిరంతర కౌన్సెలింగ్ విద్య పేరున కౌన్సిలింగ్ లో నిరంతరంగా శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21న హైదరాబాద్ లో 'ట్రాంజాక్షనల్ అనాలిసిస్' (మానవ సంబంధాలు, వారి వ్యక్తిత్వ విశ్లేషణ) లో శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఈ శిక్షణ.. కమ్యూనికేషన్ లో మానవ సంబంధాల గతిశీలతను అర్ధం చేసుకోవడానికి, వ్యక్తి విజేతగా నిలవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వ్యక్తుల మధ్య సంబంధ బాంధవ్యాలు పెంపొందించడానికి ఇది ఒక చక్కని సాధనమన్నారు. ఆచరణాత్మక, శక్తివంతమైన అనువర్తిత మానసిక సాధనం, మానవ సంబంధాలు, సైకో థెరపీ, విద్యా, ప్రేరణ శిక్షణా కార్యక్రమాలలో ఉత్తమ ఫలితాలకోసం ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. వ్యక్తిత్వాన్ని అంచనా వేయడానికి, వివిధ నైపుణ్యాలను అర్ధం చేసుకోవడానికి ఈ శిక్షణ అవకాశం కల్పిస్తుందన్నారు. వివిధ పద్ధతులతో వ్యక్తుల ప్రవర్తనలను మార్చడానికి, ప్రోత్సహించడానికి సహాయపడుతుందన్నారు. శిక్షణ ద్వారా స్వీయ అవగాహన పెంపొందించుకోవడం, వ్యక్తిగత అభివృద్ధి, సంభాషణా చాతుర్యం వివరిస్తుందని, అనవసరపు ఆలోచనలు, వ్యతిరేక ఆలోచనలు, భావాలు తొలగించడంలో ఉపయోగపడుతుందన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యల సాధనలో ఎంతగానో ఉపయుక్తంగా వుంటుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సైకాలజిస్ట్ లే కాకుండా నాన్ సైకాలజిస్ట్ లు, ప్రొఫెషనల్స్, స్టూడెంట్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వయంగా అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చున్నారు. మరిన్ని వివరాలకు 9533660938 నంబర్ లో సంప్రదించాలని కోరారు. శిక్షణలో పాల్గొనడానికి పేర్లు నమోదు చేసుకోవడానికి ఈనెల 17 చివరి తేదీ అని తెలిపారు.

పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి...

పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మాదారపు నాగరాజు...

PDSU
ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం)

మహబూబాబాద్ /గార్ల /జులై 16/అక్షరం న్యూస్...

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు)గార్ల మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి నుండి మహాత్మా గాంధీ చౌరస్తా మీదుగా గార్ల మండల తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం తహసీల్దార్ రవీందర్ కు సమస్యలతో కూడిన వినతిత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కోశాధికారి మునగాల మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు మదారాపు నాగరాజు మాట్లాడుతూ, ఆరు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజులను చెల్లించడం లేదన్నారు. ఏడాదికి నాలుగు లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్స్ ల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని,వీరికి ఏడాదికి మూడు వేల కోట్లు అవసరమవుతాయని తెలిపారు.2019 నుంచి ఇప్పటివరకు బకాయిలు పేరుకుపోయాయి.

2019-20 వరకు రూ.800 కోట్లు,

2020-21 వరకు రూ.2356 కోట్లు,

2021-22 వరకు రూ.2100.43 కోట్లు,

2022-24 వరకు రూ.2958.14 కోట్లుతో కలిపి మొత్తం రూ.8214.57 కోట్లు ఫీజుల రూపంలో బకాయిలు ఉన్నట్టు తెలిపారు. గత ప్రభుత్వాలు వివరించిన తీరు లాగానే నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అలానే అనుసరిస్తుందని, అధికారంలోకి వచ్చి 7 నెలలు పూర్తయినప్పటికీ పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో 80శాతం మంది విద్యార్థులు స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి విద్యను కొనసాగిస్తుంటే సకాలంలో విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు పై చదువుల కోసం సర్టిఫికెట్స్ కు కళాశాలకు వెళితే కళాశాల యాజమాన్యం మీకు రావలసిన రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రానందువలన ఫీజు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని అనడంతో విద్యార్థులు తల్లిదండ్రులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు.ఇలాంటి సందర్భాల వలన విద్యార్థులు సర్టిఫికెట్ తీసుకోలేక తమ చదువులను బందు చేసి రోజువారి కూలీలుగా క్యాటరింగ్ బాయ్స్ గా తదితర పనుల కోసం వెతుక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గమనించి తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలు మొత్తాన్ని చెల్లించి, విద్యార్థుల భవిష్యత్తులను కాపాడాలని పి డి ఎస్ యు డిమాండ్ చేస్తుందని తెలిపారు. బకాయిలు చెల్లించని యెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో

పి డి ఎస్ యు నాయకులు నరేష్, వినయ్, విద్యార్థులు దివ్య, ఉషారాణి, ప్రవళిక, భాను శ్రీ, రజిత, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే..

సిపిఐ(ఎం) పోరాటంతో కదిలిన యంత్రాంగం..

వారం రోజుల్లో గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం. .

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హామీ.

ఖమ్మం/ వైరా జూలై 16 (అక్షరంన్యూస్)

వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, 750 మంది విద్యార్థినీలు ఉన్న గురుకుల పాఠశాలకు సొంత భవనాలు, మరుగుదొడ్లు, కనీస సౌకర్యాలు లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, వివిధ శాఖల అధికారుల దృష్టికి సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం తీసుకురావడంతో సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం దృష్టి సారించారు. గత ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం, పార్టీ మండల కార్యదర్శి తోట నాగేశ్వరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కార్యదర్శి కోట ప్రేమ్ లతో కలిసి గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 750 మంది విద్యార్థినీలకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్ల సదుపాయం లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, పురుగుల బియ్యం అన్నం పెడుతున్నారని, ఆర్.ఓ.ఆర్ వాటర్ ప్లాంట్ చెడిపోయి 6 నెలలు అవుతున్న ఇప్పటివరకు మరమ్మతులు చెపట్టలేదని, వీధి లైట్లు లేక రాత్రిపూట పురుగులు, పాములు వస్తున్నాయని విద్యార్థినీలు సిపిఎం బృందంతో తమ ఆవేదన వ్యక్తం చేయడంతో సిపిఎం నేత భూక్యా వీరభద్రం సంబంధిత వివిధ శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వేంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని, వాటర్ ప్లాంట్ బాగు చేసి పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, అధికారులను, సన్న బియ్యం సరఫరా చేయాలని స్థానిక తాహాశీల్దార్ ను, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, మెడికల్ క్యాంపు ఎర్పాటు చేయాలని జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ మాలతిని కోరారు.సోమవారం ఎస్ఎఫ్ఐ వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. సోమవారం రాత్రి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సిపిఎం నేత భూక్యా వీరభద్రంతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఒకటే భవనంలో రెండు గురుకుల పాఠశాలలు నిర్వహించటం, 750 మంది విద్యార్థులకు ఐదు టాయిలెట్స్, బాత్ రూమ్స్ ఉండటం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, డార్మటరీలు, డైనింగ్ హాల్, మంచినీటి సమస్య ఇబ్బందిగా ఉంటుంది తెలిపారు. ప్రభుత్వం ద్వారా మరో భవనాన్ని కేటాయించాలని, విద్యార్థుల అవస్థలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వారం రోజుల్లో మరో భవనానికి విద్యార్థినీలను మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని, ఇతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ నునావత్ సాగర్, ఎస్ఐ ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, శీలం వెంకట నర్సిరెడ్డి, కట్ల రంగారావు, సిపిఎం వైరా మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేకంగా బ్లూ క్లోట్స్ , పెట్రో కార్ సిబ్బందికి మొబైల్ నెంబర్ల కేటాయింపు: గోదావరిఖని ఏసిపి రమేష్

జ్యోతి నగర్ జులై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ మరియు పెట్రో కార్ డ్యూటీ చేస్తున్న సిబ్బందికి పర్మినెంట్గా మొబైల్ నెంబర్లు ఉండాలని ఉద్దేశంతో పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., ఆదేశాలతో గోదావరిఖని ఏసీపీ రమేష్ సర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకంగా మొబైల్ నంబర్స్ కేటాయించార్డు.ఈ ఫోన్ నెంబర్లతో డ్యూటీలో ఏ సిబ్బంది ఉన్న ఈ ఫోన్ నెంబర్స్ అట్టి బ్లూ క్లోట్స్ , పెట్రో కార్ సిబ్బదికి పర్మినెంట్ గా ఉంటాయి. ఇది ప్రజలు గమనించాలి.%దీజ1:9959822621 దీజ2:9676942622 దీజ3:9032942623 జూఫ్తీశీ ఝీ:6309242624 అదేవిధం గా ఈరోజు బ్లూ కోర్టు సిబ్బందికి నైట్ టైం లో గస్తీ నిర్వహిస్తున్నప్పుడు చీకటి ప్రదేశంలో కూడా గస్తి నిర్వహించే విధంగా వారికి టార్చిలైట్లు ఇవ్వడం జరిగింద్ది.రాత్రి వేళలో తిరుగుతున్నప్పుడు లాఠీలు కూడా క్యారీ చేయాలని ఏసిపి సూచించడం జరిగింద్ది.ఈ వర్షాకాలంలో సిబ్బంది యొక్క మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు %ఎఖుశ్రీ%100 ఫోన్లు వర్షానికి పాడవకుండా సిబ్బందికి బ్యాగులు కూడా ఇవ్వడం జరిగినద్ది, ఇట్టి సంబంధిత వస్తువులను జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటూ సెక్యూరిటీ కల్పిస్తూ డ్యూటీ నిర్వహించాలని ఏసిపి గారు బ్లూ క్లోట్స్ సిబ్బందికి, పెట్రో కార్ సిబ్బందికి మరియు వన్ టౌన్ పోలీస్ అధికారులు అందరికసూచించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

టీ20 జట్టుకి కెప్టెన్‌గా తెరపైకి సూర్యకుమార్

జులై 16 (అక్షరంన్యూస్)

కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 కెరీర్ కు రిటైర్ మెంట్ ప్రకటించిన నేపథ్యంలో తదుపరి కెప్టెన్ ఎవరనే విషయంలో బీసీసీఐ రెండు రకాల ఆప్షన్స్ తో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇంతకుముందు వరకూ హార్ధిక్ పాండ్యా పేరు ప్రముఖంగా వినిపించే స్థానంలో ఇప్పుడు తాజాగా డాషింగ్ బ్యాట్స్ మెన్, స్కై మ్యాన్ గా పేరుపొందిన సూర్యకుమార్ యాదవ్ పేరు తెరపైకి వచ్చింది. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి వ్యూహంతో వెళ్తుందో ఇంకా స్పష్టత లేకున్నా హర్ధిక్ తరుచుగా గాయాలు, ఫిట్ నెస్ సమస్యలతో మ్యాచ్ లకు దూరమవుతున్నాడు. ఈ నేపథ్యంలో సూర్య పేరు బయటకు వచ్చింది. పాండ్యాను కెప్టెన్‌గా నియమించడంపై క్రికెట్ బోర్డు, సెలక్షన్ కమిటీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టీ20 ప్రపంచకప్ లో ఈ ఆల్ రౌండర్ వైస్ కెప్టెన్ గా ఉన్నాడు. పాండ్యా నిస్సందేహంగా, టీమిండియా టాప్ సీమ్-బౌలింగ్ ఆల్-రౌండర్, ఇటీవలి ప్రపంచ కప్ లో పాండ్యా బంతితోనూ, బ్యాట్ తోనూ సత్తా చాటాడు. అయితే అతని ఎనిమిది సంవత్సరాల అంతర్జాతీయ కెరీర్ లో ఎన్నోసార్లు గాయాల కారణంగా మ్యాచ్ లకు దూరమయ్యాడు. వీటి కారణంగానే టెస్ట్ మ్యాచ్ లకు దూరంగా ఉండాలని పాండ్యా నిర్ణయించుకున్నాడు. జాతీయ జట్టు కెప్టెన్సీని సూర్యకుమార్ యాదవ్ అప్పగించడానికి బీసీసీఐలోని ఓ వర్గం సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీ20 ర్యాంకింగ్ లో ఇప్పుడు సూర్య ఇండియా నుంచి నంబర్ వన్ గా కొనసాగుతున్నాడు. 2022 టీ20 ప్రపంచకప్ తరువాత ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలో జరిగిన సిరీస్ లో కెప్టెన్ గా విజయవంతం అయ్యాడు. అతడి కెప్టెన్సీ శైలిని ఆటగాళ్లు కూడా ఇష్టపడుతున్నారని కూడా బోర్డు అభిప్రాయాలను సేకరించింది. భారత జట్టు కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్త కెప్టెన్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తారని సమాచారం. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నాయకత్వం వహిస్తున్నప్పుడు గంభీర్, సూర్య కలిసి ఆడారు. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఈ వారం గంభీర్‌ను వారి మొదటి టీమ్ ఎంపిక(శ్రీలంక పర్యటన) సమావేశానికి కలువనుంది. ఈ సమావేశంలోనే వారు కెప్టెన్ విషయంపై చర్చించే అవకాశం ఉంది.

బద్ద శత్రువును తీసుకుంటా.. కానీ ధోనీకి మాత్రం చోటు ఇవ్వను

మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్

జులై 16 (అక్షరంన్యూస్)

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ మరోసారి తన అక్కసును వెళ్లగక్కాడు. వరల్డ్ లెజెండ్స్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్(డబ్ల్యూసీఎల్) 2024 టోర్నీ అనంతరం.. ఓ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యువరాజ్ సింగ్ ఆల్‌టైమ్ ఎలెవెన్‌ను ప్రకటించాడు. క్రికెట్ ప్రపంచంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్ల పేర్లను వెల్లడించాడు. అయితే ఈ జట్టులో భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీకి యువరాజ్ సింగ్ చోటివ్వలేదు. ప్రపంచంలోనే మూడు ఐసీసీ టైటిళ్లు గెలిచిన ఏకైక కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. అలాంటి దిగ్గజ కెప్టెన్‌కు యువరాజ్ సింగ్ తన జట్టులో చోటివ్వకపోవడం అభిమానులను విస్మయపరిచింది. డబ్ల్యూసీఎల్ 2024 ఫైనల్లో పాకిస్థాన్ ఛాంపియన్స్‌ను యువరాజ్ సింగ్ సారథ్యంలోని ఇండియా ఛాంపియన్స్ ఓడించింది. ఈ విజయానంతరం ఈ టోర్నీ అధికారిక బ్రాడ్‌కాస్టర్.. ఆల్‌టైమ్ ఎలెవన్‌ను ప్రకటించాలని కోరింది. ఈ జట్టులో భారత్ నుంచి సచిన్ టెండూల్కర్‌తో పాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను ఎంపిక చేసిన యువరాజ్ సింగ్ .. ధోనీ పేరును విస్మరించాడు. అయితే ఉద్దేశపూర్వకంగానే ధోనీని యువరాజ్ సింగ్ తప్పించినట్లు అర్థమవుతోంది. ఈ జట్టులో వికెట్ కీపర్‌గా ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్‌ను ఎంచుకున్నాడు. ఆడమ్ గిల్ క్రిస్ట్ ఓపెనర్‌గా ఆడేవాడు. కానీ యువీ తన జట్టులో ఓపెనర్లుగా సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మలను ఎంపిక చేశాడు. ధోనీకి చోటిచ్చే అవకాశం ఉన్నా యువరాజ్ సింగ్ ఉద్దేశపూర్వకంగానే తప్పించాడు. చివరకు తన శత్రువైన ఆండ్రూ ఫ్లింటాఫ్‌ను కూడా యువీ ఈ జట్టులోకి తీసుకున్నాడు. తనను కాదని టీమిండియా సారథిగా ధోనీని ఎంపిక చేయడంపై యువరాజ్ సింగ్ అప్పట్లో అసంతృప్తి వ్యక్తం చేశాడు. కెప్టెన్, వైస్ కెప్టెన్‌గా కొనసాగిన ఈ ఇద్దరి మధ్య చాలా బేధాభిప్రాయాలు ఉండేవి. ఈ విషయాన్ని యువరాజ్ సింగ్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. 'ధోనీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు నేను వైస్ కెప్టెన్. నేను జట్టులోకి వచ్చినదాని ప్రకారం అతను నా కంటే నాలుగేళ్లు జూనియర్. కెప్టెన్, వైస్ కెప్టెన్ల మధ్య బేధాభిప్రాయాలు ఉండటం సహజం. కొన్నిసార్లు అతను తీసుకునే నిర్ణయాలు నాకు నచ్చకపోవచ్చు.

రుణమాఫీ జీవోను సవరించాలి...

- తెల్ల రేషన్ కార్డు, పాస్ పుస్తకం, రెన్యువల్, రీ షెడ్యూల్ రుణాలలో నిబంధనలు సవరించాలి..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జీవో కాఫీ దగ్ధం ..

ఖమ్మం/ వైరా జూలై 16 (అక్షరంన్యూస్)

వైరా:- రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.567 తేది. 15%-7-%2024 ప్రకారం రైతుల రుణమాఫీకి రూపొందించిన నిబంధనలలో తెల్ల రేషన్ కార్డు, పాస్ పుస్తకాలు, రెన్యువల్ , రీ షెడ్యూల్ ,2018 డిసెంబర్ 12 గడువు సవరించి 2లక్షల వరకు రుణం పొందిన రైతులకు లబ్ధికలుగునట్లు సవరించాలని కోరుతూ మంగళవారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు జీవో కాఫీ దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం రేషన్‌కార్డు ఆధారితంగా ఉన్నవారందరినీ ఒకేకుటుంబంగా పరిగణించి, కుటుంబంలో ఒక వ్యక్తికే రుణమాఫీ వర్తింపజేయడం వలన కుటుంబంతో విడిపడినవారికి రుణమాఫీ వర్తించదు. ఆదార్‌కార్డు, పాస్‌బుక్ డేటా, పిడిఎస్(రేషన్‌కార్డు డేటా) ఒకటిగా ఉన్న వారికే వర్తింపచేశారు. ఆదార్‌కార్డు లేని వారు, పాస్‌బుక్, రేషన్ కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉన్నాయి. పాసు పుస్తకాల కొరకు ధరణిలో 12 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు ప్రభుత్వ ప్రజాపాలన సర్వేలో తేలింది. అలాగే రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా లక్షల సంఖ్యలో ఉన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం ఆదార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు ఉన్న వారికే వర్తింపజేశారు. వ్యవసాయం కొరకు రుణం తీసుకున్న సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ (స్వయం సహాయక బృందాలు) జాయింట్ లయబిలిటీ గ్రూప్, రైతు మిత్ర గ్రూప్, కౌలుదారులకు ఇచ్చిన లోన్ ఎలిజబిలిటీ కార్డు ఉన్న వారికి రుణ మాఫీ వర్తించదని ప్రకటించారు. వాస్తవానికి ఈ నాలుగు గ్రూపుల్లోని వారు అత్యంత పేదలే కాక దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల్లో ఉండి వచ్చిన వారే ఎక్కువ. రీ%-%షెడ్యూల్డ్ చేసిన రుణాలకు కూడా రుణమాఫీ వర్తించదని నిబంధన చెబుతున్నది. గతంలో కరువులు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులు రుణారు 3%-%5 సంవత్సరాల వాయిదాలపై రీ%-%షెడ్యూల్ చేశారు. వీరికి రుణమాఫీ వర్తించదు. రెండు లక్షలకు మించి రుణం పొందిన వారు, రెండు లక్షలకు పైన ఉన్న అప్పు చెల్లిస్తేనే మాఫీ వర్తిస్తుందని నిబంధన పెట్టారు.గత 10 సంవత్సరాలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం వల్ల అసలుకు మించి వడ్డీలు పెరిగాయి. చాలామంది రైతులు రెండు లక్షలకు పైగా బాకీలు ఉన్నప్పటికీ గతంలో ప్రకటించిన 2014,2018 రుణమాఫీ పథకాలు వారికి వర్తించలేదు. అట్టి వారికి రుణం రెండు లక్షలకు పైగా ఉంది. వారు అప్పు చెల్లించగలిగిన స్థితిలో లేరు. ప్రస్తుతం వానాకాలం పంటలు వేయడం ప్రారంభించడంతో రైతుల పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారు. జూన్%-% సెప్టెంబర్ మధ్య రెండు లక్షలకు పైగా ఉన్న అప్పు చెల్లించడం సాధ్యం కాదు. పిఎం కిసాన్ డేటాకు రుణమాఫీని జోడిరచడం వలన చాలా మంది రైతులు రుణమాఫీ అర్హత కోల్పోతారు. రాష్ట్రంలో 72లక్షల మంది రైతులు ఉన్నప్పటికీ బ్యాంకులు 43లక్షల మందికి మాత్రమే అప్పులిచ్చాయి. పిఎం కిసాన్ పథకం కింద 31 లక్షల మందికే వర్తింపజేశారు. అందువలన పిఎసం కిసాన్ డేటాను వర్తింపజేయడం వలన అర్హత కలిగిన వారు రుణమాఫీ పొందలేకపోతారు. 12.12.2018 నుండి 9.12.2023వరకు ప్రకటించిన రుణమాఫీని వర్తింపజేయడానికి కొన్ని బ్యాంకులు జనవరి2024 నుండి రుణాలను కొత్త రుణాలుగా రీ%-%షెడ్యూల్ చేశాయి. గతం నుండి బ్యాంకులు "బుక్ అడ్జెస్ట్‌మెంట్" ద్వారా రైతులకు రుణాలు పెంచుకుంటూ వస్తున్నాయి. అందువల్ల 9.12.2023 తర్వాత రీ%-%షెడ్యూల్ చేసిన రుణాలకు లేదా బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేసిన రుణాలకు రుణమాఫీని వర్తింపజేయాలని బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఇందుకు అనుగుణంగా జీవోను సవరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, సంక్రాంతి నర్సయ్య, మాడపాటి వెంకట్,మాదినేని శ్రీనివాసరావు, గుమ్మా నరిసింహరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాపగంటి రాంబాబు, తోట కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నేడు తోలి ఏకాదశి...! శ్రీ మహా విష్ణువు ధ్యానం లోకి వెళ్ళు రోజు....!

మీ. అక్షరం తెలుగు దినపత్రికలో తొలి ఏకాదశి స్పెషల్ స్టోరీ

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 16 (అక్షరం న్యూస్)లి :

//ఆర్ సి ఇంచార్జ్ //తాటిపెల్లి నరసింహస్వామి//లి

నిన్నటి రోజు (16 తేదీ) మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన ఏకాదశి ఘడియలు ఈరోజు (17 తేదీ) బుధవారం సాయంత్రం 5 గంటల 56 నిముషాల వరకూ ఉంటుంది. ఏడాది పొడవునా వచ్చే 24 ఏకాదశుల్లో ఆషాఢమాసం శుక్లపక్షంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా జరుపుకుంటారు.

అప్పట్లో తొలి ఏకాదశి రాగానే వానాకాలం ఆరంభమైందనుకునేవారు. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా అంటువ్యాధులు, అనారోగ్య సమస్యలు పెరుగుతాయి..అందుకే తొలి ఏకాదశి రోజు ఉపవాస నియమాలు కఠినంగా పాటించేవారు. లంఖణం పరమ ఔషధం అన్నట్టు...ఉపవాస దీక్షలకు తొలి ఏకాదశి మొదలుపెట్టే వారు...!

తొలి ఏకాదశి రోజు నుంచి రాత్రి సమయం పెరుగుతుంది అనేందుకు కూడా సూచన ఆషాఢంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిరోజు శ్రీ మహావిష్ణువు యోగనిద్రలోకి వెళతాడు. విష్ణువు నిద్రకు ఉపక్రమించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. అందుకే ఈ రోజంతా ఉపవాస నియమాలు పాటించి జాగరణ చేసి శ్రీ మహావిష్ణువు ధ్యానంలో గడిపి ద్వాదశి రోజు దాన , ధర్మాలు చేసి ఉపవాస దీక్ష విరమించాలి.

తొలి ఏకాదశి రోజు పాటించే నియమాల వల్ల జన్మజన్మల పాపాలు ప్రక్షాళణ అవుతాయని భక్తుల విశ్వాసం. ఈ రోజు యోగనిద్రలోకి వెళ్లే శ్రీ మహావిష్ణువు...సరిగ్గా నాలుగు నెలల తర్వాత కార్తీక శుద్ధ ఏకాదశి రోజు మేల్కొంటాడు.

సత్యయుగంలో మురాసురుడనే రాక్షసుడు బ్రహ్మ వరంతో దేవతలను, మహర్షులను హింసించేవాడు.

ఆ రాక్షసుడితో వెయ్యేళ్లు పోరాడిన విష్ణువు అలసిపోయి ఓ గుహలో నిద్రించాడట. అప్పుడు శ్రీ హరి శరీరం నుంచి ఓ కన్య ఉద్భవించి ఆ రాక్షసుడిని సంహరించింది. సంతోషించిన శ్రీ మహావిష్ణువు వరం కోరుకోమని చెప్పగా.. తాను విష్ణుప్రియగా ఉండాలని అడిగింది. అప్పుడు ఆమెకు ఏకాదశిగా నామకరణం చేసిన విష్ణువు.. తిథుల్లో భాగం చేశాడని ...అందుకే ఏకాదశి తిథి ప్రత్యేకం అని చెబుతారు.

తిథుల్లో పదకొండవది ఏకాదశి...ఏకాదశి అంటే పదకొండు. అంటే 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, మనసు కలిపి మొత్తం 11. వీటిని మనిషి తన అధీనంలోకి తీసుకువచ్చి భగవంతుడికి నివేదించాలి. దీనివలన సహజంగా అలవడే బద్ధకం దూరమవుతుంది, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని చెబుతారు. ఉపవాసం వల్ల జీర్ణకోశంలో ఉండే సమస్యలు తొలగిపోయి నూతనోత్తేజం వస్తుంది.

ఏకాదశి రోజు పేల పిండిని తీసుకుంటారు. పేలాల్లో బెల్లం, యాలకులు చేర్చి తయారు చేస్తారు. ఆషాఢంలో వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది పేలపిండి. శరీరానికి వేడినిచ్చే పేలపిండి వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. అని నమ్మకం.

ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థిని

PRAGATHI HIGH SCHOOL
IIT ACADEMY

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

సోమవారం రోజు వెలువడిన బాసర ట్రిపుల్ ఐటీ ఫలితాలలో రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి హైస్కూల్ విద్యార్థినిమారంపెల్లి వర్షిణి ప్రవేశ అర్హత సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయ బృందం మారంపల్లి వర్షిణి ని అభినందించారు.

నేడే హిందు ధర్మం లో మొదటి పండుగ

తొలి ఏకాదశి ఈ నెల 17 బధవారం..........

ఆషాఢ శుద్ధ ఏకాదశి- తొలి ఏకాదశి........

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

ఆషాఢ శుద్ధ ఏకాదశి- తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా రాయికల్ తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తొలి ఏకాదశి విశిష్టత ను వివరించారు.

తొలి ఏకాదశి హైందవులకు మహా పర్వదినం. దీన్ని 'హరివాసరం' అని, 'శయనైకాదశి' అని పిలుస్తారు. ఈ పర్వదినాన హరినామ సంకీర్తనం ప్రశస్తం కనుక, ఇది హరివాసరమైంది. క్షీరాబ్ధిలో శేషపాన్పు పైన శ్రీమహావిష్ణువు శయనించడం వల్ల, దీన్ని 'శయనైకాదశి' అంటారు. ఈరోజు నుంచి ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించి దక్షిణ దిశకు వాలుతున్నట్టు కనిపిస్తాడు. దాంతో దక్షిణాయనం ప్రారంభం అవుతుంది. ప్రతి సంవత్సరంలో వచ్చే 24 ఏకాదశుల్లో మొదటిది ఈ తొలి ఏకాదశి. అత్యంత శ్రేష్ఠమైంది. ఈ పర్వదినాన 'గోపద్మ వ్రతం' ఆచరిస్తారు. నేటినుంచి కార్తిక శుద్ధ ఏకాదశి వరకు చాలామంది 'చాతుర్మాస్య వ్రతం' అవలంబిస్తారు. అనేక వ్యాధులకు మూలమైన క్రిమికీటకాలు సంచరించే వర్షకాలం ఇది. ఈ కాలంలో శాకాహారులై ఉపవాస వ్రతం ఆచరించాలన్నది, ఈ చాతుర్మాస్య వ్రత నియమం. ఏకాదశినాడు ఉపవసించి, మర్నాడు పారణ చేసి, ప్రసాదం తీసుకొని వ్రతం ముగిస్తారు.దీనివల్ల మానసిక ప్రశాంతత చేకూరడం తో పాటు ఆరోగ్యరీత్యా చాలా ప్రయోజనాలు చేకూరుతాయి.

పురాణగాథల ప్రకారం

గంగ వంటి తీర్థం, తల్లి వంటి గురువు, విష్ణువు వంటి దైవం, నిరాహారం వంటి తపం, కీర్తి వంటి ధనం, జ్ఞానం వంటి లాభం, ధర్మం వంటి తండ్రి, వివేకం వంటి బంధువు, ఏకాదశి వంటి వ్రతం లేవని భవిష్య, స్కంద పురాణాలు తెలుపుతున్నాయని చెరుకు మహేశ్వర శర్మ పేర్కొన్నారు

ఏకాదశి

పదకొండు సంఖ్యకు సంకేతం. అయిదు కర్మేంద్రియాలు, అయిదు జ్ఞానేంద్రియాలు, మనసు- వెరసి పదకొండింటి పైనా నియంత్రణ పొందడానికి ఈ వ్రతం ఆచరించాలన్నది పండుగ సందేశమని ఆయన అన్నారు

ఏకాదశి వ్రతంలో- రాముడు, కృష్ణుడు, శివుణ్ని స్మరించటంబీ ఆదిత్యుడికి అర్ఘ్యప్రదానంచేయడం ఉపవాసం, గంగాస్నానం, వ్రతకథా శ్రవణం, జాగరణ, గోదాన భూదానాలు ఆచరించడం ప్రధానమైన అంశాలని ఇవి పాటిస్తే- అశ్వమేధ యాగఫలం, అరవై సంవత్సరాల తపోఫలం ప్రాప్తిస్తాయని 'స్మృతి పురాణం' చెబుతోందని ఆయన చెప్పారు ఈ వర్షరుతువు ఆరంభంలో, సరిపడని ఆహారాన్ని త్యజించి ఆరోగ్య పరిరక్షణ చేసుకోవాలన్నదీ పండుగ సంకేతమని అన్నారు

ఆషాఢ మాసాన వాన జల్లులతో నేలతల్లి పులకరిస్తుంది. అన్నదాతల లోగిళ్లలో కోటి ఆశల కాంతులు నింపుతుందని అన్నారు ఈ మాసంలోనే బోనాలు, పశుపూజ, శకట ఆరాధనలు చేస్తారని తెలిపారు.ప్రసన్నత, శాంతి, సాత్విక చింతన, దానధర్మాలు, జ్ఞాన పిపాసలకు తొలి ఏకాదశి చక్కని అవకాశాలు కల్పిస్తుంది. ఈ కలికాలం లో మానవులకు కలిగే వివిధ కష్టాల నివారణ కు భగవన్నామస్మరణ అత్యంత అవసరమని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు

అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

అమ్మ మాట - అంగన్వాడి బాట

:పట్టణ కేంద్రంలోని సుభాష్ స్ట్రీట్ అంగన్వాడి కేంద్రం1లో 'అమ్మ మాట %-% అంగన్వాడీ బాట' కార్యక్రమం టీచర్ గోర్బి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కౌన్సిలర్ కందుల అరుణ మధు విచ్చేశారు.ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడారు..2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు.దీనికి ముందు వీధిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వై.వాణి కుమారి,చాంది,నిర్మల,శ్రీదేవి,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

చెక్కుల పంపిణీలో బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ రసాబస

ఆదమ్ చాకచక్యంతో సద్దుమణిగిన గొడవ

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

అందరం కలసి మెలసి చేసుకునే దేవుడి పండుగ, చిన్న చిన్న సమస్యలు వచ్చినా వాటిని అదిగమిస్తాము, ప్రోటోకాల్ సమస్య రానివ్వమని అందరికీ తగిన గౌరవిస్తామని ప్రభుత్వ సలహాదారు వేము నరేందర్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ సీతాఫల్మండి లో మంగళవారం జరిగిన నియోజకవర్గానికి బోనాల ఉత్సవాల సంబందించిన దేవాలయాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వేము నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో కలసి చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా వేము నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సికింద్రాబాద్ లోని 205గుళ్ళకు సంబంధించి కోటి ఆరు లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఈ ప్రభుత్వం నిలబెడుతుందని, గతంలో 15కోట్లు ఇస్తే ఈ ప్రభుత్వం 20కోట్ల నిధులు బోనాల కోసం కేటాయించిందని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో అంగరంగ వైభవంగా అందరి విశ్వాసాలను గౌరవిస్తూ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముందు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నేతలు ఫ్లెక్సీ పైన స్థానిక ఎమ్మెల్యే పోటో లేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని గొడవకు దిగారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులకు మధ్య వాగ్వివాదం, తోపులాట ఉద్రిక్తత పరిస్థితికి దారి తీసింది. బీఆర్ఎస్ నాయకులు కొంతమందిని పోలీసులు అరెస్ట్ చేసి ఠానాకు తరలించారు. ఫ్లెక్సీ తొలగించడంతో గొడవ సద్దుమణిగింది. ఈ సందర్భంగా సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ ఆదమ్ సంతోష్ చాలా చక్యంగా వ్యవహరించి గొడవను సద్దుమనుగుపించారు. అందులో భాగంగా సంబంధిత అధికారులకు ఇరు వర్గాల సమక్షంలోనే పోన్ చేసి ప్రజాప్రతినిధులకు సమాచారమిచ్చారా అని ప్రశ్నించగా వారు సమాచార మిచ్చామని తెల్పడంతో ప్రోటోకాల్ పాటించలేదని అనడం అసత్యమని తేల్చడంతో పాటు. వారి అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని స్టేజ్ మీద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించమని నాయకులకు సూచించారు. అత్యుత్సాహం చూపిన కొంతమంది నాయకులను పోలీసులు అక్కడినుండి తరలించడంతో గొడవ సద్దుమణిగింది. అనంతరం కాంగ్రెస్ నేతలు, కార్పొరేటర్లు వేము నరేందర్ రెడ్డితో కలసి చెక్కుల పంపిణీ చేశారు.

విద్యా దానం చాలా గొప్పది...రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్ట కమ్యూనిటీ హాల్లో మేకల కీర్తి హర్ష కిరణ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు బ్లాక్ బోర్డులను, పుస్తకాలను, పలకలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్. కె. లక్ష్మణ్ విచ్చేసి వారి చేతుల మీదుగా టీచర్లకు, విద్యార్థిని విద్యార్థులకు స్టేషనరీ అందించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో విద్యను అందించడం ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన లక్ష్యమని పేదలను ఉన్నత స్థాయికి తీసుకుపోవడానికి విద్య ఎంతో అవసరమన్నారు. ఉచితంగా పాఠశాలలకు అవసరమైన బోర్డులను, పాఠ్యపుస్తకాలను, నోటు పుస్తకాలను, పెన్నులను, పెన్సిల్లను, బలపాలను ఉచితంగా అందించిన మేకల కీర్తి హర్ష కిరణ్ ను అభినందించారు. పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని దానికి అధ్యాపకులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని డాక్టర్ లక్ష్మణ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించి డాక్టర్ అబ్దుల్ కలాం మార్గంలో నడవాలని వారి స్థానానికి ఎదగాలని లక్ష్మణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యకు ఎన్నో పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్షకిరణ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నానని, నేటి బాలలే రేపటి పౌరులని వారు ఉన్నత స్థానానికి ఎదిగే విధంగా విద్యను అభ్యసించి వారి భవిష్యత్తు మంచి నడవడికకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ చదువుకొని భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడాలని మేకల కీర్తి అన్నారు. ఈ కార్యక్రమానికి మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాచమళ్ళ కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాగేశ్వరరెడ్డి, శారదా మల్లేష్, అంబాల రాజేశ్వరరావు, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్, వీరన్న, ఆకారం రమేష్, కొన్నె సంపత్ రజక, అనిత, అనూష, నాగరాణి, లత,గంగ,సరోజ,రాము వర్మ, ఓంప్రకాష్, సత్యనారాయణ, కొమురయ్య, శ్యామ్ ముదిరాజ్, లడ్డు, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, సేతు మహేష్, రాజేష్ నాయర్, యుద్ధావీర్, రాజేష్ ముదిరాజ్, బిక్షపతి, సాయి యాదవ్, సతీష్, నర్సింహా, డాక్టర్ ఆనంద్, రాజ్ కుమార్ నేత తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

చెక్కులను లబ్ధిదారులకు అందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని మల్టి పర్పస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమీర్ పేట మండల పరిధిలోని 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు తమ ఇంటి ఆడపడుచు పెండ్లికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక లక్ష 116 రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలను ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికే ఈ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు తమ పరిసరాలలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, తహసీల్దార్ భీమయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఏసూరి మహేష్, కుర్మ లక్ష్మీపతి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జె సి ఛాంబర్ లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం

మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని ప్రతి మండలం లో ఉన్న ప్రభుత్వ భూములను అన్యకాంతం కాకుండా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున జె సి ఛాంబర్ లో సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సర్వే ల్యాండ్ కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటు భూమిని కూడా అన్యకాంతం కాకుండా చూడాలని సర్వేలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే లాంటి రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ ,డిప్యూటీ ఇన్స్పెక్టర్, సర్వేయర్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కలెక్టర్ల సమావేశం

కలెక్టర్ల సదస్సు

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

హైదరాబాదులోని ,తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు మరియు మంత్రులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

ధర్మారం మండలం లోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని,ధర్మారం మండలానికి చెందిన అర్హులైన 64 మంది లబ్ధి దారులకు 64,07,424 రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో చెక్కులు అందుకున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమ పథకాలు అన్ని ఆపివేస్తారని ప్రతి పక్షాలు ఎంత దుష్ప్రచారం చేసినా రాష్ట్ర ప్రజానీకం మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావడం జరిగిందనీ,ప్రజల నమ్మకం కోల్పోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే విధంగా ముందుకు సాగుతుందని,ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారేంటిలని అమలు చేస్తుందని, ఈ విడుతలో చెక్కులు రాని వారు ఎటువంటి బాధపడాల్సిన అవసరం లేదని,మరో విడతలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుబ్లేడు గ్రామంలో కిడ్నీ వ్యాధితో మృతి చెందిన యువకునికి జాంబవ వారసుల గ్రూపు సభ్యులు హార్దిక సహాయం

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన పోలేపంగు ఎల్లయ్య(లేటు) కవితల కుమారుడు పోలేపంగు మనోజ్ కుమార్ గత రెండు సంవత్సరాలుగా కిడ్నీల సమస్య తో బాధపడుతూ సోమవారం రోజున చనిపోయాడు. అతని నాన్న కూడా మూడు సంవత్సరముల క్రితం మృతి చెందినాడు అతడిని తాతయ్య నాయనమ్మలు బాబాయిలు అన్నదమ్ములు వారి శక్తి వంచన లేకుండా వైద్యం ఇప్పించినారు .వారికి ఎంతో కొంత ఆర్థికంగా సహాయపడాలని సుబ్లేడు జాంబవ వారసుల గ్రూపు సభ్యులు వారికి తోచిన ఆర్థికంగా సహాయం అందించారు. 14000 వెయ్యిలు ఆ మొత్తం ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు సుబ్లేడు జాంబవ వారసుల తరుపున అతని సంరక్షకులు తాత నాయనమ్మ కు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. సహాయం అందించిన జాంబవ వారసుల గ్రూప్ సభ్యులకు, ఎస్సీకాలనీ పెద్దలు అభినందనలు తెలియజేసినారు. ఇంక ముందు ముందు జాంబవ వారసులుగా మంచి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామ పెద్దలు పలువురు అభినందించారు.

గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్ శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేపీసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్ నీ ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.చంద్రశేఖర్, శివశంకర్, రవి, రాజు, నవీన్, ప్రవీణ్, రాజేందర్, శ్రీనివాస్, మహేష్, ప్రశాంత్, చందు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి లక్ష్యం భారత రాజ్యాంగాన్ని మార్చటం

- **బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం**
- **రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆశించిన స్థాయిలో లేదు**
- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం**

CPI(M) ఖమ్మం జిల్లా
ప్లీనం స

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అత్యధిక ఎంపీ స్థానాలు గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చటమే లక్ష్యంగా పెట్టుకుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలోనే శ్రీరస్తు ఫంక్షన్ హాలు నందు సిపిఎం జిల్లాస్థాయి ప్లీనం సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, బుక్య వీరభద్రం, పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా తమ్మినేని వీరభద్రం పాల్గొని మాట్లాడారు. దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఓడించడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా సాంస్కృతిక, సామాజిక రంగంలో కూడా క్షేత్రస్థాయిలో పోరాటాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ఆశించిన స్థాయిలో లేదన్నారు. పార్లమెంటు ఎన్నికలలో గతం కంటే కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు. బిజెపి 370 ఎంపీ స్థానాలు లక్ష్యంతో బరిలోకి దిగిందని కానీ ఓడిపోయిందన్నారు. ఒకరకంగా బిజెపి పై ఇండియా కూటమి విజయం సాధించిందన్నారు. కేంద్రంలో బిజెపి బలం తగ్గినా పరిపాలనలో ఏమాత్రం తేడా ఉండదు అన్నారు. బిజెపి లౌకిక తత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు. తెలంగాణలో ఓ మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపిల మధ్య ఘర్షణ గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికలలో బీఆర్ఎస్ బలం భారీగా తగ్గిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భవిష్యత్తులో బిజెపి మతోన్మాద ప్రమాదం పొంచి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని పెరగకుండా చేయటమే సిపిఎం రాష్ట్ర కమిటీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వాన్ని రెచ్చగొట్టడం బిజెపికి తేలికగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల బలం పెరగవలసి ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో గల ప్రాంతీయ పార్టీలు ఓడిపోగా ఇండియా కూటమిలో గల ప్రాంతీయ పార్టీల బలం పెరిగిందన్నారు. గతంలో బిజెపి ఉత్తర భారతదేశంలో బలంగా ఉండేదని కానీ ఇటీవల జరిగిన ఎన్నికలలో బాగా బలహీన పడిందని కానీ దక్షిణాది రాష్ట్రాలలో బలం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల రెండు లక్షల రుణమాఫీలో కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రీలు పెడుతుందని విమర్శించారు. ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు లక్షల కంటే ఎక్కువ రుణం ఉన్న రైతులు ముందుగా ఎక్కువగా ఉన్న రుణాన్ని చెల్లించిన తర్వాత ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని చెప్పటం రైతులను మోసం చేయడమే అన్నారు. రుణమాఫీలో కౌలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు.అన్ని అన్ని వర్గాల ప్రజల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తే మాత్రం సిపిఎం వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. అందుకు అనుగుణంగా సిపిఎం శ్రేణులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అంటిపెట్టుకొని పోరాటాల నిర్వహించాలన్నారు. బిజెపి అనుసరిస్తున్న మతోన్మాద రాజకీయాలు ప్రజలకు నష్టదాయకమన్నారు. రాష్ట్రంలో ప్రజాతంత్ర సంఘటనను నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. ముందుగా వామపక్షాల ప్రజా సంఘాల ఐక్యవేదిక నిర్మించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బలం తగ్గటంతో బిజెపి బలం పెరిగిందన్నారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో జరిగే అవకాశం ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా రాజకీయ విశ్వాసం కలిగిన సిపిఎం అభ్యర్థులను పోటీలోకి దింపాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, మాచర్ల భారతి, బొంతు రాంబాబు, యనమదల విక్రమ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఫ్రాక్షన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, పూర్తి కాలం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోండి

- **విద్యార్దులు లేకుండా మెనూ చార్జీలు పెడుతున్న వార్డెన్ లను సస్పెండ్ చేయండి**
- **రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టాకు వినతిపత్రం అందించిన విద్యార్థి సంఘ నాయకులు**

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

అధిక ఫీజులు వసూలు చేస్తూ,విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ కి విద్యార్థి సంఘ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై భీమ్ యూత్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జొన్నగట్ల రాజు, వివిధ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ విజయకుమార్ ని మాట్లాడుతూ పట్టణంలోని వివిధ పాఠశాలలు, తల్లిదండ్రుల దగ్గర నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యా హక్కు చట్టాన్ని అపహస్యం చేస్తున్నాయని,ఆయా పాఠశాలలని గుర్తించి పాఠశాలల అనుమతులు రద్దు చేసి, యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాలలోని వార్డెన్లు విద్యార్థులు లేకుండానే ఉన్నట్లు రికార్డులలో చూపుతూ,మెనూ చార్జీలు వసూలు చేస్తున్నారని,ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందుతున్న సౌలభ్యాలను నొక్కేస్తూ జేబులు నింపుకుంటున్నారని అటువంటి వార్డెన్ లపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువ సేవా సమితి ఫుడ్ ఇంచార్జ్ ఈదుల ప్రిన్స్,ఎన్.సి.సి జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణ కంటి శ్యామ్, రహీం, భాను, జై భీమ్ యూత్ ఇండియా సత్తుపల్లి మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ అశోక్, ఎన్.సి.సి కార్యదర్శి అమర్, మల్లెల వెంకీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించండి

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

రాయికల్ మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తమ్మనవేణి రాజ్ కుమార్ కొన్ని సంవత్సరాలనుండి ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఇబ్బంది పడుతున్నాడు. తను సాధ్యమైన మేర హాస్పిటల్లో ఖర్చు పెట్టుకున్నాడు. తన కుటుంబ ఆదాయనికి పది రేట్లు మించి డబ్బులు ఖర్చు అవుతున్నాయి.. ఇతని సమస్య (బొక్కలలో ఉన్న గుజ్జుని క్రిమి తినటం) ఇలాంటి వ్యాధి రావటం చాలా తక్కువ అని డాక్టర్స్ తెలిపారు.తోటి స్నేహితుని ఆరోగ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశ్యంతో 2004–05 సం. పదవ తరగతి స్నేహితులందరు కలిసి 26000 ఆర్థిక సహాయం, నవ చైతన్య యూత్ భూపతీపూర్ వారు 5000 ఆర్థిక సహాయం అందించారు. అలాగే వీరు ఉద్యోగం చేస్తున్న ప్రదేశంలో విషయం తెలుపటంలో సహచరులు కూడా ఆర్థిక సహాయం అందించారు.అయినను వైద్య ఖర్చులు సరిపోవటం లేదని కుటుంబ పెద్ద మంచాన పడి ఉండటంతో దిక్కు తోచని పరిస్థితిలో కుటుంబం ఆవేదన చెందుతున్నారు. సహాయం చేయాలనీ భార్య లహరి కూతురు వేడుతున్నారు. దాతలు ఈ ఫోన్ పే నెంబర్ 88976 71252 లో ఆర్థిక సహాయం చేయాలని ఎస్సెస్సి 2004–05 బ్యాచ్, నవ చైతన్య యూత్ –భూపతిపూర్, కొత్తపేట్ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

రాయికల్ మండలంలోని తండాలలో. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండలంలోని లోక్య నాయక్ తాండ,మంగ్య నాయక్ తాండ లో సీత్ల భవాని తీజ్ పండగ ఉత్సవాలలో పాల్గొని దర్శించుకున్నారు వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపిరాజి రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసిన: తుమ్మల యుగంధర్

హైదరాబాద్,జూలై16 అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు సోమవారం ఐడిఓసి భవనంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి మరియు పెండింగ్ డెవలప్మెంట్ వర్క్స్ తదితరు అంశాల గురించి జిల్లా కలెక్టర్ తో తుమ్మల యుగంధర్ సుదీర్ఘంగా వారు చర్చించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే తన దృష్టికి వచ్చిన ఖమ్మం నియోజవర్గంలో వివిధ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు.

చిత్రోదయం

పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ ఎవరితోనో?



పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమాపై ఇంకా స్పష్టత రాలేదు. కథలు వినిపించారంటూ సందీప్‌రెడ్డి వంగా, అట్లీ, త్రివిక్రమ్.. ఇలా చాలా మంది పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఒకవైపు అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తూనే, మరోవైపు ఆ తర్వాత సినిమా కోసం కథా చర్చలు కొనసాగిస్తున్నట్టు తెలుస్తోంది. 'పుష్ప 2' తర్వాత అందుకు దీటైన కథల్నే ఎంచుకునే ప్రయత్నాల్లో ఉన్నారాయన. ఇటీవలే మరో దర్శకుడు కలిసి అల్లు అర్జున్‌కి కథ వినిపించినట్టు తెలుస్తోంది. ఆయనే 'జైలర్' ఫేమ్... నెల్సన్. మరి ఈ కలయికలో సినిమా ఉంటుందా? అది 'పుష్ప 2' తర్వాతే ఉండొచ్చా? అనే విషయాలపై స్పష్టత రావల్సి ఉంది. అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ కూడా బన్నీ కోసం పురాణాలతో ముడిపడిన ఓ కథని సిద్ధం చేసినట్టు సమాచారం. మరి అల్లు అర్జున్ ఎవరి కథవైపు మొగ్గు చూపుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో..



హైదరాబాద్, జూలై 16 (అక్షరం న్యూస్)

నరేష్, అమృత అయ్యర్ జంటగా నటించిన 'బచ్చలమల్లి' సినిమా నుండి 'మా ఊరి జాతరలో...' అనే పాట చరణాలు విడుదల చేశారు. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాకి రాజేష్ దందా, బాలాజీ గుప్తలు నిర్మాతలు. నరేష్ కెరీర్ లో ఈ 'బచ్చలమల్లి' సినిమా ఒక మంచి సినిమా అవుతుందని ఆ చిత్ర నిర్వాహకులు అనుకుంటున్నారు. ఈమధ్యనే విడుదలైన ఈ సినిమా టీజర్ ఆసక్తికరంగా ఉండటమే కాకుండా, ఈ సినిమాలో నరేష్ పాత్ర వైవిధ్యంగా ఉంటుంది అని చెప్పకనే చెప్పారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ లో వున్న ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. విశాల్ చంద్రశేఖర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు, ఈ పాటని శ్రీమణి రచించగా, గౌర హరి, సింధూరి విశాల్ పాడారు

ఆసక్తికరంగా కిరణ్ అబ్బవరం క టీజర్

హైదరాబాద్, జూలై 16 (అక్షరం న్యూస్)

కిరణ్ అబ్బవరం పుట్టినరోజు సందర్భంగా అతను నటించిన 'క' సినిమా టీజర్ విడుదలైంది. కిరణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేసిన సినిమా ఈ 'క'. దీనికి సుజీత్, సందీప్ ద్వయం దర్శకత్వం వహించారు, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మాత. టీజర్ చూస్తే ఈ సినిమాలో విషయం వున్నట్టుగా కనపడుతోంది, అలాగే ఇది వైవిధ్యమైన కథతో వస్తున్నట్టుగా కూడా అర్థం అవుతోంది. సాయంత్రం మూడు గంటలకే చీకటి పడుతున్న కృష్ణగిరి అనే వూరిలో ఏమి జరుగుతోంది. ఆ వూరిలో జరుగుతున్న మిస్టరీ ఏంటి. సినిమాలో పోస్ట్ మేన్ గా కనపడిన కిరణ్ అబ్బవరం చాలా కొత్తగా కనపడుతున్నాడు. అతను ఇంతకు ముందు చేసిన సినిమాలకి ఈ సినిమాలో చేసిన పాత్రకి చాలా వైవిధ్యం కనపడుతోంది. పోస్ట్ మేన్ ఎందుకు ఇతరులకి వచ్చే ఉత్తరాలు చదువుతున్నారు, ఎవరు అతను, ఆ వూరు ఏదైనా పనిపైన వచ్చాడా? చాలా ఆసక్తికరంగా వున్న 'క' టీజర్. త్వరలోనే విడుదల కానున్న ఈ సినిమా తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళం, హిందీ భాషల్లో కూడా విడుదలవుతోంది.

డార్లింగ్ ప్రీ రిలీజ్ ఈవెంట్



హైదరాబాద్, జూలై 16అక్షరం న్యూస్)

ప్రియదర్శి, నభా నటేష్ జంటగా నటిస్తున్న యూనిక్ రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'మూవీకి అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపధ్యంలో చిత్ర యూనిట్ ఘనంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని అతిధిగా హాజరైన ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ 'డార్లింగ్ టీజర్, ట్రైలర్ చాలా ఎంటర్ టైనింగ్ గా వున్నాయి. ఈ మధ్య యాక్షన్ సినిమాలు ఎక్కువైపోయి కామెడీ, లవ్ స్టోరీలని మిస్ అవుతున్నాం. లాస్ట్ ఇయర్ లవ్ స్టోరీ, ఎమోషన్ కలిపి హాయ్ నాన్నతో వచ్చాను. ఈ ఏడాది దర్శి లవ్ స్టోరీ, కామెడీ కలిపి డార్లింగ్ తో వస్తున్నారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలి. కామెడీ, ఎమోషన్, లవ్, యాక్షన్..ఇలా అన్నీ జోనర్ సినిమాలు రావాలి. దర్శి లాంటి ట్యాలెంటెడ్ యాక్టర్ అలాంటి డిఫరెంట్ స్జబెక్ట్స్ సెలెక్ట్ చేసుకోవడం చాలా హ్యాపీగా వుంది. స్ప్లిట్ పర్సనాలిటీ కాన్సెప్ట్ అదిరిపోయింది. లేడి అపరిచితుడు. ఇలాంటి కాన్సెప్ట్ తో సరిగ్గా చేస్తే ఎంత లాఫ్టర్ జనరేట్ చేయొచ్చో వూహించగలను. ట్రైలర్ చూస్తుంటే పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ అనిపిస్తుంది. ఇది అద్భుతంగా వుండాలని కోరుకుంటున్నాను. దర్శి అంటే నాకు చాలా ఇష్టం. హాయ్ నాన్న గోవా షూటింగ్ లో ఓ రోజు సరదాగా బయటికి వెళ్లాం. సరదాగా కబుర్లు చెప్పుకున్నాం. తను చేసే నటన, పాత్రలు ఇష్టం. ఈ డికేడ్ లోనే నాకు మోస్ట్ ఫేవరేట్ ఫిల్మ్ బలగం. బలగం హీరో ఫ్యాన్ గా ఈ ఈవెంట్ కి వచ్చాను. డార్లింగ్ కూడా దర్శి కెరీర్ లో ఒక మైల్ స్టోన్ అవ్వాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ టీం అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు.

ప్రియదర్శి మాట్లాడుతూ 'చిన్నప్పుడు చిరంజీవి గారిని చూసి యాక్టర్ కావాలని ఇన్స్పిరేషన్ అయితే ఇప్పుడు నాని అన్న ఇన్స్పిరేషన్. ఎలాంటి బ్యాగ్ గ్రౌండ్ లేకుండా సినిమాల్లోకి రావాలనుకునే ఇప్పటి జనరేషన్ కి నాని ఇన్స్పిరేషన్. కల్కి సినిమాలా ఆలోచిస్తే నాని అన్న రథం నడిపే కృష్ణుడైతే ఆ దారిలో వెళ్ళే అర్జునుడిలా, నానిని ఫాలో అవుతున్నా. ఇంత ఇన్స్పిరేషన్ ఇస్తున్నందుకు థాంక్ యూ. డార్లింగ్ తో తెలుగు సినిమా అశ్విన్ ని అడాప్ట్ చేసుకుంటుంది. నభా తీసుకొచ్చిన స్పిరిట్ ట్యాలెంట్ రాఘవ క్యారెక్టర్ ని మోటివేట్ చేసింది. తను రెండేళ్ళ తర్వాత ఒక ఫ్లేమ్ లా తిరిగొచ్చారు. ఇక నుంచి తిరుగుండదు. ప్రేక్షకుడు ఇచ్చిన టైమ్ కి వాల్యూ యాడ్ చేయాలని అనుకుంటా. ఒక మంచి సినిమా మీకు మళ్ళీ తిరిగివ్వాలి. మీరు మాకిస్తున్న ప్రేమని రెండితలు తిరిగివ్వాలని నేను అనుకుంటున్నాను' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ 'కొత్త దర్శకులకు కొత్త కథలు రాసుకునే స్ఫూర్తిని నమ్మకాన్ని ఇచ్చే హీరో నాని గారు. . మా ప్రొడ్యూసర్స్ నిరంజన్ గారు, చైతన్య గారు కంటెంట్ ని బలంగా నమ్మారు. చాలా సపోర్ట్ చేశారు. డార్లింగ్ నాకు చాలా స్పెషల్ ఫిలిం. దర్శి సపోర్ట్ మర్చిపోలేను. కంటెంట్ ని చాలా స్టాం÷-రగ్ గా నమ్మారు. డార్లింగ్ లో కొత్త నభాని చూస్తారు' అన్నారు.

నభా నటేష్ మాట్లాడుతూ 'డార్లింగ్ సినిమా నాకు ఓ ఎమోషన్. ఇందులో నా డ్రీం రోల్ చేశాను. అశ్విన్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. ఇంకా గొప్పగా తీశారు. జూలై 19న డార్లింగ్ మ్యాజిక్ చూస్తారు. దర్శితో నటించడం వండర్ ఫుల్ ఎక్స్ పీరియన్స్ అన్నారు. యాక్టర్ అభినవ్ గోమఠం మాట్లాడుతూ..డార్లింగ్ టీజర్ ట్రైలర్ ప్రామెసింగ్ గా వున్నాయి. వివేక్ సాగర్ సూపర్ మ్యూజిక్ ఇచ్చారు. అశ్విన్ ఆల్ ది బెస్ట్. తను చాలా కమర్షియల్ గా సినిమా చేశాడు. దర్శి హార్డ్ వర్క్ రిజల్ట్ దొరుకుతుంది. నభా క్యారెక్టర్ చాలా బావుంది. చాలా మంచి టీం. హనుమాన్ సక్సెస్ ని డార్లింగ్ కంటిన్యూ చేస్తుంది' అన్నారు.

రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు

RAJ TARUN
EXCLUSIVE INTERVIEW
REWIND
with
RAJESH MANNE

హైదరాబాద్, జూలై 16 అక్షరం న్యూస్)

హైదరాబాద్: హీరో రాజ్ తరుణ్‌కు నార్సింగి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ప్రియురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుపై రాజ్ తరుణ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావలసిందిగా తాఖీదులి చ్చారు. ఈనెల 18 లోపు తమ ఎదుట హాజరుకావాలని అందులో పేర్కొన్నారు. బీఎన్‌ఎస్‌ఎస్ 45 కింద రాజ్ తరుణ్‌కు నోటీసులు జారీ చేశారు. హీరో రాజ్‌తరుణ్, తాను పదకొండేండ్లుగా ప్రేమించు కుంటున్నామని, అనేకసార్లు శారీరకంగా కలిశామని లావణ్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వదిలించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నాడని పేర్కొంది. ఓ హీరోయిన్‌తో ప్రేమాయణం నడుపుతూ, తనను మోసం చేయాలని చూస్తున్నాడని వాపోయింది. రాజ్‌తరుణ్‌ను వదిలేయాలని లేకపోతే తనను చంపేస్తానంటూ, అతడి సోదరుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడుతు న్నాడని వెల్లడించింది. గతంలో డ్రగ్స్ కేసులో తనను ఇరికించారని, రాజ్‌తరుణ్ కోసం తాను 45 రోజులపాటు జైలులో ఉన్నానని తెలిపింది. రాజ్‌తరుణ్ విచ్చలవిడిగా డ్రగ్స్‌కు అలవాటుపడి అమ్మాయిలతో పిచ్చిపిచ్చిగా వ్యవహరిస్తున్నారంటూ 4 పేజీల ఫిర్యాదును నార్సింగి పోలీసులకు అందజేసింది.

దీంతో ఆయనపై పోలీసులు కేసు నమోదుచేశారు. ఏ 1 గా రాజ్ తరుణ్, ఏ2 గా మాల్వి మల్హోత్రా, ఏ3గా మయాంక్ మల్హోత్రాన్ని చేర్చుతూ నార్సింగ్ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. ఐపీసీ 420, 493, 506 సెక్షన్ల కింద ముగ్గురిపైనా కేసు నమోదు అయ్యింది. ఈ నెల 13న లావణ్య ఆత్మహత్యాయత్నం చేసిన విషయం తెలిసిందే.

మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించండి

-మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలి..
-విద్యతోనే ఉజ్వల భవిషత్ ..
- 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైఖ్య...

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/జూలై 16/అక్షరం న్యూస్ : విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పిల్లల తల్లిదండ్రుల్లో తమ పిల్లలను బడిబాట పట్టించాలని 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమాఖ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలోభాగంగా మంగళవారం 30వ వార్డు పరిధిలోని మధురబస్తిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమైఖ్య మాట్లాడుతూ మహిళా అభివృద్ధి -శిశు సంక్షేమ శాఖ ఆదేశాలమేరకు వార్డులో కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని కోరారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక అంశాలు , బోధనా అంశాలు, పిల్లలకు మంచి అలవా ట్లు, జ్ఞానంతో కూడిన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని ఆమె పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ సెంటరులో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సీత, నేరెళ్ల శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, సుధారాణి, పూలమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా ప్రభుత్వ పాఠశాల ఆవరణ

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 16 అక్షరం న్యూస్: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ముందు భాగంలో ఎటువంటి చెట్లు చేమలు లేకుండా పరిశుభ్రంగా ఉండి పాఠశాల వెనుక భాగంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పాఠశాల పూర్తిగా కనబడకుండా కప్పుకుపోయిన సంబంధిత అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో అర్థమవుతుందని పలువురు అనుకుంటున్నారు.ఇలా చెట్లు చేమలు ఉంటే పాఠశాల లోపలికి పాములు ప్రవేశిస్తాయని విద్యార్థిని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పిచ్చి మొక్కలు తొలగించి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అపాయం కలగకుండా చూస్తారని వారి యొక్క తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

పారిశుద్యంపై సిబ్బంది శ్రద్ధ తీసుకోవాలి

పెద్దపల్లి టౌన్ జూలై 16 అక్షరం న్యూస్ : మంగళవారం ఉదయం 5 గంటలకు కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు ఏఈ సతీష్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు అనంతరం వారితో కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ప్రతిరోజు విధులకు సక్రమంగా హాజరుకావాలని అలాగే విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్క సిబ్బంది తమకు అందించిన బూట్లు చేతి గ్లౌజులు తప్పకుండా వాడాలని అన్నారు సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు కురిసిన వర్షానికి వెంటనే అప్రమత్తమై సహకచర్యల్లో పాల్గొన్న సానిటరి ఇన్స్పెక్టర్లకు జవాన్లకు శానిటేషన్ సిబ్బందికి ప్రతి ఒక్కరికి కమిషనర్ ధన్యవాదాలు తెలియజేసారు.

ఓసిపి 2 ఆపరేటర్ ఆంజనేయులు మరణానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 16 అక్షరం న్యూస్ : ఆర్జీ 3 డివిజన్ సెంటినరీ కాలనీకి చెందిన ఓసిపి 2 ఆపరేటర్ ఆంజనేయులు మరణానికి యాజమాన్యమే బాధ్యత వహించాలని టీబీజీకేఎస్ ఆర్జి- 3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలిపిన వివరాల ప్రకారం అనారోగ్య కారణాలతోటి నాన్ ఆపరేషన్ సెక్షన్ లో విధులు నిర్వహిస్తున్న ఆంజనేయులు ఏడు నెలల సర్వీస్ మాత్రమే మిగిలి ఉన్న అతనిని నాన్ఆపరేషన్ సెక్షన్స్ నుండి తీసి ఆపరేషన్ సైడు మూడు షిఫ్టులలో డ్యూటీ చేయమని పంపించడం వలన అతను అనారోగ్యరీత్యా రాత్రి బదిలీలో డ్యూటీ చేయాలేనని ఆందోళనకు లోనై హుద్రోగానికి గురై చనిపోవడం జరిగిందని తెలిపారు . ఓసీపి 2 లో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల హక్కులనూ కాపాడాల్సిన గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు యాజమాన్యానికి అడుగులకు మడుగులొత్తే విధానం ఇప్పటికైనా మానుకోవాలని అన్నారు.ఆంజనేయులు మరణానికి గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాలు కూడా బాధ్యత వహించాలి ఇప్పటికైనా నాన్ ఆపరేషన్ సెక్షన్ నుండి తీసివేసిన ఆపరేటర్ల ఎవరైతే అనారోగ్యం తోటి ఆయా సెక్షనులలో పని చేసిన వారిని తిరిగి అదే సెక్షన్ లో విధులు నిర్వర్తించే విధంగా యూనియన్లు మరియు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆర్జీ 3 ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, నాయకులు రమేశ్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రావు కేశవరావు తదితరులు డిమాండ్ చేశారు.

సమస్యల వలయంగా పెద్దపెల్లి ఐటిఐ కాలనీ

పెద్దపల్లి టౌన్ జూలై 16 అక్షరం న్యూస్ : గత పది సంవత్సరాలుగా అధికారులకు కాలనీ సమస్యల పరిష్కారానికి ఎన్ని సార్లు విన్నవించిన అధికారులు పిడచెవిన పెడుతున్నారని వాపోయారు ఐటిఐ కాలేజ్ కాలనీవాసులు గోదామ్ వెనకాలో ఉన్న కాలనీలోని ఇళ్ల మధ్యలోకి వర్షపు నీరు చేరి కాలనీలు చెరువులను తలపిస్తున్నాయని ఇలా ప్రతి సంవత్సరము వర్షాకాలంలో కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నిసార్లు మున్సిపల్ కమిషనర్ గాని చైర్మన్ గాని విన్నవించుకున్న ఈ సమస్యను కాలనీవాసుల కంటి తుడుపు చర్యగా ఏదో అప్పటి మందం మాట్లాడుతూ సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఏ రోజు కూడా గోదాం లోని వర్షపు నీరు ఐటిఐ గుండా కాలనీలోకి వస్తు ఉన్నాయి దీని మూలంగా ఐటిఐ గోడ సోమవారం కురిసిన భారీ వర్షానికి నెలకు పడిపోవడం జరిగిందని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు గానీ ఎమ్మెల్యే కానీ కాలనీవాసుల సమస్యల గురించి వర్షాకాలం వచ్చింది అంటే ప్రతి సంవత్సరము ఇదే సమస్యగా ఉంటుంది కావున ఇకనైనా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించగలరని మా యొక్క విన్నపము అని చేస్తూ కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు

వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెద్దపల్లి, ప్రతినిధి జూలై-16 అక్షరం న్యూస్: జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీని ద్వారా సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ సైకాలజిస్ట్ డాక్టర్.మధుకర్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఎ.మధుసూదన్ లు అన్నారు.మంగళవారం స్థానిక సమీకృత బాలికల వసతి గృహం నందు ఎస్సీ, బీసీ వసతి గృహాల్లోని 4వ తరగతి సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వృత్తి నిబంధనలపై అవగాహన కల్పించారు. హాస్టల్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచడం ద్వారా పిల్లలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. నాగలైశ్వర్, బి సి. అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎ.ఎస్.డ్బ్ల్యూ.ఓ విజయ పాల్ రెడ్డి, ఎ.బి.సి.డి.ఓ వినోద్,సంక్షేమ అధికారులు, ఎస్సీ, బీసీ వసతి గృహ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

Alumni Meet Reunion

-పాతికేళ్ల తర్వాత గురువులకు పాదాపూజ...

భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/జూలై16/అక్షరం న్యూస్ : పట్టణం లోని శ్రీరామచంద్ర బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినులు పాతికేళ్ల తర్వాత కొత్తగూడెం లో కలుసుకున్నారు. 1997 – 1998 శ్రీ రామచంద్ర బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదుకున్న స్నేహితులు కొత్తగూడెం లోని ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్కున్నరు. అప్పుడు పదవ తరగతి చదివిన యభై మంది విద్యార్థినులు, నాడు వారికి విద్య బుద్దులు నేర్పి పాఠాలు చెప్పిన గురువులకు పాదాపూజ చేసి వారిని గౌరవించుకున్నారు. పాతికేళ్ల క్రితం వారు స్కూల్ లో చేసిన అల్లరిని, మధురానుభుతులను ఈ సందర్భంగా వారు నేమరేసుకున్నరు. ఈ సందర్భంగా వారికి పాఠశాలో పాఠాలు చెప్పిన గురువులు భారతమాత , మాణిక్యంబ , వసంతమణి , విజయ కూమారి , శైలజా లకు పాదాపూజ చేసి ఘనంగా సన్మానించారు. స్కూల్ లో అటేండర్ గా నాడు సేవలు చేసిన అనసుర్య ను సత్కరించారు. అనంతరం ప్రసంగిచిన నాటి గురువులు తమ చేత విధ్యవంతులైన నాటి విథ్యార్థులు ఇప్పుడు దేశం నలుమూలల లాయర్లు గా, లెక్చరర్లు గా, బ్యాంకు అధికారులు గా, వివిధ హోదాలో ఉన్నత స్థాయి లో ఉండటం వారికి నిజంగా ఆనందం కలిగిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీకారం చుట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించిన పూర్వ విద్యార్థులు అందరికి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినులు కళ్యాణి, సుధా, తేజావతి, తో పాటు యభైమంది పూర్వ విద్యార్థినులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా తీసుకురావడం కార్మిక హక్కుల కాలం రాయడమే

AITUC
నాగర్‌కర్నూల్ జిల్లా సమితి

- మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అమలు చేయాలి.
- మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి .వనం పల్లి జైపాల్ రెడ్డి డిమాండ్.

నాగర్ కర్నూల్ జూలై 16(అక్షరం న్యూస్): కేంద్రం ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా తీసుకరావడం కార్మిక హక్కులను కాలరాయడమే అని మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిఎం. శివశంకర్ అధ్యక్షతన మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్రగ్రేసియా అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చులు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికులని పెంచాలన్నారు. జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, మున్సిపల్ కార్మికులు, మల్లేష్, ఆంజనేయులు, భాస్కర్, రాముడు బాలస్వామి, నరసింహ కార్మికుల తదితరులు పాల్గొన్నారు,

రైతులకు మాట ఇచ్చాం నెరవేరుస్తాం...!

- రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలు అర్థరహితం.
- త్వరలోనే రైతులకు రుణమాఫీ
- రేషన్ కార్డుంటేనే రైతు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు.
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 16 (అక్షరం న్యూస్): రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలపై ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసారు..రుణ మాఫీకి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఒక యూనిట్గా పరిగణిస్తుంది.అర్హులైన రైతు కుటుంబాలందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుంది. ఈ విషయంలో అనుమానాలు,అపోహలకు తావు లేదు.గతంతో పోలిస్తే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు నిబంధనలేమీ విధించలేదు. ఒక్కో రైతు కుటుంబం యూనిట్గా రుణమాఫీ వర్తిస్తున్నందున, ఆ కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డుల డేటాబేస్ ను ప్రభుత్వం వినియోగిస్తుందిగతంలో 2014, 2018లో లక్ష రూపాయల రుణ మాఫీకి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన నిబంధనలనే కొత్త ప్రభుత్వం కూడా పాటించింది..గత ప్రభుత్వం మభ్యపెట్టినట్లుగా దాచిపెట్టినట్లుగా కాకుండా,అందరికీ అర్థమయ్యేలా రుణమాఫీ విధి విధానాల ఉత్తర్వులను జారీ చేసింది...గత ప్రభుత్వం 2020 మార్చి 17న జారీ చేసిన రైతుల రుణ మాఫీ జీవోలోనూ ఇదే విషయాన్ని ప్రస్తావించింది. అప్పటి జీవో నెం. 148లోని సెక్షన్ (బి) ఆరో నిబంధనలో అందుబాటులో ఉన్న డేటా బేస్ ఆధారంగారైతుల కుటుంబాన్ని నిర్ధారించటంతో పాటు, ఒకటికి మించి లోన్లు తీసుకున్న వారిని గుర్తించి బ్యాంకులు ఇచ్చిన జాబితా తుది పరిశీలన జరుగుతుంది అని స్పష్టంగా ప్రస్తావించింది.కుటుంబాలను నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర అప్పుడైనా ఇప్పుడైనా రేషన్ కార్డుల డేటాబేస్ తప్ప మరొకటి అందుబాటులో లేదు.ఆ విషయాన్ని గత ప్రభుత్వం దాచిపెట్టి ప్రజలను మభ్యపెట్టింది. కానీకాంగ్రెస్ ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా ప్రజలకు తెలియజేసేలా పారదర్శకతను పాటించింది.అంత మాత్రాన రేషన్ కార్డుంటేనే రైతులకు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు. రుణమాఫీకి రైతుకుటుంబం యూనిట్ గా పరిగణిస్తున్నందున ఆ కుటుంబాన్ని నిర్ణయించడానికిమాత్రమే రేషన్ కార్డు ప్రామాణికంగా ఉంటుందని రైతులందరూ గుర్తించాలి.రాష్ట్రంలో ప్రస్తుతం 89.96 లక్షల రేషన్ కార్డులున్నాయి. ఈసారి రుణమాఫీ పథకం దాదాపు 30 లక్షల మంది రైతులకు వర్తిస్తుందని వ్యవసాయ శాఖ ఇప్పటికేబ్యాంకులు ఇచ్చిన డేటా ఆధారంగా అంచనా వేసింది.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా భారీ మొత్తం ఈ పథకానికి రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించింది.దీంతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతాయి.రేషన్ కార్డు లేని అర్హులైన రైతు కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అలాంటి రైతులెవరైనా ఉంటే.. వ్యవసాయ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ పోర్టల్ ద్వారా లేదా మండల స్థాయిలోఏర్పాటు చేసే హెల్ప్ లైన్ సెంటర్లలో ఫిర్యాదు చేయాలి. 30 రోజుల్లో అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి అర్హులైతే రుణమాఫీ అందిస్తారు.రుణమాఫీపై సమగ్రమైన ఫిర్యాదుల పరిష్కార విభాగాన్ని వ్యవసాయ శాఖ ఏర్పాటు చేస్తుంది. దీని ద్వారా తమ రికార్డులలో పొరపాట్లు ఉంటే రైతులు వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి, డివిజన్, మండల వ్యవసాయాధికారులు ఫిర్యాదుల పరిష్కారంలో చురుకుగా పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరి ఫిర్యాదును పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంది..గత ప్రభుత్వం కటాఫ్ తీసుకున్న 12 డిసెంబర్ 2018 నుండి తీసుకున్న పంట రుణాలన్నింటినీ ప్రభుత్వం ఈసారి రైతు రుణమాఫీ పథకం పరిధిలోకి తెచ్చింది. అంతకు ముందు తీసుకున్న రుణాలకు కూడా వర్తింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లు అర్ధరహితమైనవి.పీఎం కిసాన్ పథకం నిబంధనలతో రాష్ట్రంలోని రైతుల్లో ఎక్కువ మంది రుణమాఫీ అర్హత కోల్పోతారనే ప్రచారంలోనూ వీసమెత్తు నిజం లేదు. నిజానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పిఎం కిసాన్) పథకం వ్యవసాయమే ఆధారంగా జీవించే అర్హులైనరైతులకు వర్తిస్తుంది.కేవలం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు,రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, కేంద్ర రాష్ట్ర ఉద్యోగులు, రూ. 10 వేలకు మించి పెన్షన్ అందుకునే రిటైర్డ్ ఉద్యోగులు, అధిక ఆదాయం ఉండి ఐటి పన్ను కట్టేవారు మాత్రమే పీఎం కిసాన్ పథకం నుంచి కేంద్ర ప్రభుత్వం మినహాయించింది. పీఎం కిసాన్ మినహాయింపులను రాష్ట్ర ప్రభుత్వం వద్ద డేటా లభ్యంగా ఉన్నంత వరకు ఆచరణాత్మకంగా అమలు చేస్తుందని తాజా రుణమాఫీ పథకం నిబంధనల్లో ఉంది... వాస్తవానికి ఇప్పటివరకు ప్రభుత్వం వద్ద ప్రభుత్వ ఉద్యోగుల డేటా తప్ప మిగతావేవీ అందుబాటులో లేవు. దీంతో సీఎం కిసాన్ నిబంధనలతో అర్హులైన రైతులెవరూ ఈ రుణమాఫీకి దూరం అయ్యే పరిస్థితి లేనే లేదు...గతంలో పదేండ్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేసింది. పదేండ్లలో రెండుసార్లు కలిపినా కేవలం రూ. 28 వేల కోట్లు రుణమాఫీ చేసింది. 2014లో రూ.16 వేల కోట్లు మాఫీ చేసింది. 2018లో దాదాపు రూ.12 వేల కోట్లు మాఫీ చేసింది.2014 నుంచి 2018 వరకు విడతల వారీగా నాలుగేండ్లు రైతుల ఓట్లు గుర్తుకు వచ్చినప్పుడు దఫదఫాలుగా రుణమాఫీ నిధులు ఖాతాల్లో వేసింది.దీంతో రైతులపై వడ్డీ భారంతో పాటు కొత్త రుణాలు తీసుకోలేక ఇబ్బందులుపడ్డారు.2018లో రెండోసారి లక్ష రూపాయల రుణమాఫీ ఇచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 ఎన్నికల ఏడాది వచ్చేంతవరకు రుణమాఫీ చేయకుండా మోసం చేసింది. చివరకు రూ.8579 కోట్లు రైతులకు చెల్లించకుండా ఎగ్గొట్టింది. దాదాపు 12

భక్తిశ్రద్ధలతో కేరళ మోడల్ స్కూల్స్ ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మతల్లి కి బోనాలు

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై – 16 (అక్షరం న్యూస్): వేములవాడ పట్టణంలోని సాయి నగర్ మరియు ఉపగడ్డ వీధిలో గల కేరళ మోడల్ స్కూల్స్లో ఆషాడమాసం తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాల నిర్వహించే బోనాల పండుగను మంగళవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పోతరాజులు మరియు అమ్మవారి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం బద్ది పోచమ్మ అమ్మవారికి ఎంతో భక్తి శ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని ఆలయం వరకు డప్పు చప్పుళ్ళ మధ్య ఆటపాటలతో తీసుకువచ్చి అమ్మవారికి ఘనంగా బోనం సమర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో నిర్వహించే బోనాల పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు ఆ అమ్మవారి దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో మంచి జీవితం గడపాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఘనంగా పీరీల మట్కీలు

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 16 అక్షరం న్యూస్: రామగిరి,కమాన్ పూర్ మండలంలో మంగళవారం పీరీల మటికీలు ఘనంగా నిర్వహించుకున్నారు. మొహరం నెల సందర్భంగా తొమ్మిదవ రోజు పీరీల వద్ద మట్కీలు తీయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా తమ ఇండ్లలో బెల్లం పానకం చేసి కొత్త చిన్న కుండ తీసుకొని కుండకు గంధం పూటలు పోసి గణపత్రి ఆకుతో అలంకరించి దాంట్లో బెల్లం పానకం పోసి కుటుంబ సభ్యులు డప్పు చప్పులతో మసీదుకు తీసుకువెళ్లి వీరిలకు సమర్పిస్తారు. ఆ పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వస్తారు. అలాగే ఈ మటికీలు రత్నపూర్,బేగంపేట, నాగపల్లి, జూలపల్లి గుండారం, రొంపిగుంట పెంచికలపేట్, కమాన్ తదితర గ్రామాల్లో నిర్వహించుకున్నారు. రత్నాపూర్ లో మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు పీరిల వద్ద పూజలలో పాల్గొన్నారు. బుధవారంతో మొహరం వేడుకలు ముగియనున్నాయి. ఆయా వేడుకల్లో భక్తులు భారీ ఎత్తున హాజరైనారు.కెక్కర్ల రాములు, ధర్మల సంజీవ్ కుమార్, లింగాల వినోద్, ధర్మల వీరయ్య, ఉడుత మల్లయ్య కండే గట్టయ్య, బండి సాయికుమార్, సాగర్ల శ్రీకాంత్, కెక్కర్ల శివకుమార్, కెక్కర్ల నగేష్, కెక్కర్ల సమ్మయ్య, ఎండి ఫజల్, ఎండి రహీం,బెజ్జాల సుందర్, ఉడుత అనిల్, కండె సుమంత్, మన్నల రాజు, ముడుసు దీపక్, బెజ్జల ప్రకాష్, రేగల్ల కుమార్, ఉడుత అలిబాబు, కోడారి కుమార్, బేజ్జల రాజేందర్, మన్నాల వెంకటేష్ పాల్గొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) జులై 16 అక్షరం న్యూస్: నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని ఆర్జీ 3 జి ఎం ఏం సుధాకర్ రావు అన్నారు.రామగుండం-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 జీ.ఎం ఎన్. సుధాకర రావు మంగళ వారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పతి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాల పై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు.ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించు కోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించు కోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం నీటి పంపులు సక్రమంగా నడిచే విధంగా తగు చర్యలు చేపట్టాలని, వర్షాకాలం ఉత్పత్తి కి అంతరాయం కలుగ కుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్.రాధాకృష్ణ, కె.రాజేందర్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డీ.జీ.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, సి హెచ్ పి డి జీ ఎం కాశీ విశ్వేశ్వర రావు , ఏరియా సర్వే అధికారి డి.జనార్ధన రెడ్డి, ఫారెస్ట్ డి జీ ఎం బి.కర్ణ,పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామరావు లతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ పిల్లలకు ఎఫ్ ఏ నోట్ బుక్కులు పంపిణీ

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 16 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం కోనాయిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు మంగళవారం రోజున విద్యార్థిని విద్యార్థులకు ఆవోపా వేములవాడ యూనిట్ ఆధ్వర్యంలో పరీక్షల కొరకు అవసరమైన ఎఫ్ ఏ నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ నోట్బుక్స్ పంపిణీ కార్యక్రమం కు తమ పాఠశాలను ఎన్నుకున్నందుకు అవొపా వేములవాడ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. సదానందం అవొపా యూనిట్ అధ్యక్షులు వంగళ మహేశ్, కోశాధికారి ఆమెటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మద్ది సత్యనారాయణ, చీకోటి ముక్తీశ్వర్, బుస్స బుచ్చిబాబు,ఉపాధ్యాయులు లక్ష్మణ్ ,ప్రసాద్, శ్రీనివాస్, రామస్వామి,నీరజ, కవితా రాణి పాల్గొన్నారు.

టిజీ.ఎస్.ఆర్.టి.సి బస్సులను జిల్లాకు ఎక్కువ సంఖ్య పెంచాలి

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 16 (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చే ముందు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశ పెట్టడం వల్ల బస్సులలో ప్రయాణికుల రద్దీ పెరగడం వల్ల పురుషులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు, పురుషులు సంఖ్య పెరగడం వల్ల బస్సులలో నిలబడే పరిస్థితి ఏర్పడుతుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం పరిమితికి మించి ప్రయాణికులను నిబంధనలు ఏవైతే ఉన్నాయో, ఆ నిబంధన బస్సులో కూడా వర్తింపజేయాలని, పరిమితికి మించి ప్రయాణికులను బస్సులో ఎక్కియకుండా చర్యలు తీసుకొని ఈ జిల్లాలో నూతన బస్సుల సంఖ్యను పెంచే విధంగా ఈ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ప్రయాణం జరిగేలా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా పత్రిక ముఖంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు గురజాల శ్రీధర్ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

ప్రతాప రామన్న జన్మదినాన్ని ఘనంగా జరిపిన సంటి మహేష్

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 16 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ జన్మదినం సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు సంటి మహేష్ ఆధ్వర్యంలో ప్రతాప రామకృష్ణ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం బుద్ధ విగ్రహాన్ని ఆయనకు బహుమతిగా అందించి. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, రేగుల మల్లికార్జున్, కుమ్మరి శంకర్, గోపు బాలరాజు, సగ్గు రాహుల్, నాయకులు పాల్గొన్నారు.

కొత్తగూడెం మున్సిపాలిటీలో అనేక అక్రమాలు

- సంత టెండర్ ను రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- కొత్తగూడెం మున్సిపాలిటీ ఖజానాకు గండి కొడితే ఉపేక్షించేది లేదు టీపీసీసీ సభ్యులు: జేబీ శౌరి

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జులై.16/ అక్షరం న్యూస్: సంత టెండర్ రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు మరియు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జెబి శౌరి కోరుతూ అదనపు కలెక్టర్ విద్యా చందన కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శౌరి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో ఇటీవల కాలంలో అనేక రకాలుగా నిధులు దుర్వినియోగం జరుగుతున్న మాట వాస్తవమని, అందుకు ఉదాహరణ ఇటీవల మున్సిపాలిటీ పరిధిలోగల వారాంతపు సంత టెండర్ ప్రక్రియ నిర్వహించాల్సిన కనీస పద్ధతులు పాటించకుండా ఏకపక్షంగా నిర్వహించడం జరిగిందని, టెండర్ పిలిచే ముందు పాటించవలసిన కనీస నిబంధనలు పాటించలేదని, టెండర్ పికిచే క్రమంలో అత్యధిక సర్క్యులేషన్ ఉన్నటువంటి పత్రికల్లో ప్రకటన చేయాలి కానీ అలా చేయలేదని ,మైక్ సెట్ పెట్టి మున్సిపాలిటీ మొత్తం ప్రచారం చేయవలసినటువంటి బాధ్యత మున్సిపల్ శాఖ పై ఉందని, ఇవేవీ పాటించకుండా ఏకపక్షంగా ఒక వర్గానికి టెండర్ అప్పజెప్పారని ,ఇదే వారాంతపు సంత పూర్వం 50 లక్షలు ,అంతకు పూర్వం 70 లక్షల కు వరకు కూడా పాట వెళ్లిందని, కానీ ఈసారి 8 లక్షలకు మాత్రమే వారాంతపు సంత పాట అయినట్లుగా మున్సిపల్ అధికారులు ప్రకటించడం చాలా విచిత్రంగా ఉందని, కొత్తగూడెం మున్సిపాలిటీకి ఇంత పెద్ద ఎత్తున నష్టం జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని,అలాగే మున్సిపల్ పాలకవర్గం ఏమి చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే ఈ మున్సిపాలిటీలో అనేక రకాలుగా అక్రమాలు జరుగుతున్నవి కనుక దీనిపై సమగ్ర విచారణ చేసి టెండర్ రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూసపాటి శ్రీనివాస్, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్, జిల్లా ఎన్.ఎస్.యుఐ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, చుంచుపల్లి ఎస్సీ సెల్ నాయకులు భూపతి అశోక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎలకపల్లి లక్ష్మయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తుంపూరి శివ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల పట్ల రేవంత్ సర్కార్ నిర్లక్ష్యం....

- గ్రంథాలయాలను పట్టించుకోని పాలకులు
- వసతులు కల్పించలేని దుస్థితిలో ప్రభుత్వం
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి ప్రతినిధి జులై 16 అక్షరం వ్యూస్: అధికారం కోసం నిరుద్యోగులను వాడుకున్న రేవంత్ సర్కార్ నిరుద్యోగులను నిర్లక్ష్యంగా వదిలేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయాన్ని ఆయన సందర్శించి వసతులను, సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రంథాలయాలను ఒక దేవాలయాలుగా చేసిందని, పోటీ పరీక్షల కోసం సిద్ధమయ్యే అభ్యర్థులకు అన్ని వసతులు కల్పించిందన్నారు, కానీ ఈనాడు రేవంత్‌సర్కార్ ఆ దిశగా అడుగులు వేయడం లేదని, గ్రంథాలయాల్లో నిరుద్యోగ యువకులు నిలబడి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, డీఎస్సీ, మెగా డీఎస్సీ పేరుతో దగా చేసి అధికారంలోకి వచ్చారని ఆయన అన్నారు, గ్రంథాలయాల దుస్థితిని కనీసం జిల్లా మంత్రి కూడా పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, అధికారం, పదవుల కోసమే నిరుద్యోగులను వాడుకున్నారని ఆయన విమర్శించారు. రైతులను, మహిళలను, చదువుకునే విద్యార్థులను మోసం చేసిన చరిత్ర రేవంత్ సర్కార్‌కే దక్కిందన్నారు. పిల్లల ఉద్యోగాల పేరుతో గెలిచిన ముఖ్యమంత్రి, మంత్రులు వారి కలలకు సాకారం ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలన పేరుకే అని, చేతల్లో మాత్రం ఏదీ ఉండదని, కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం అని ప్రతి ఒక్కరు గుర్తిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాకు చెందిన పాలకులకు దోపిడిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదన్నారు. సీఎం పక్కనే ఉంటూ రాష్ట్రాన్ని పాలిస్తున్న మంథని ఎమ్మెల్యే నిరుద్యోగుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

ఆయిల్ ఫామ్ తోటల సాగుపై అవగాహన సదస్సు
తేది:16-07-2024
O SCIENCES INDIA PVT.LTD
ల్ ఫామ్ తోటల సాగుపై
అవగాహన సదస్సు

హనుమకొండ/భీమదేవరపల్లి/(అక్షరం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి ఆవరణలో మంగళవారం కే ఎన్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుచేసే రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, వరంగల్, హనుమకొండ జిల్లాలో 7500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు అవుతున్నాయన్నారు. సాగు చేసే రైతులకు మద్దతు ధర కోసం టన్నుకు రూ.15 వేలు అందించాలని కేంద్ర ప్రభుత్వంపై వివిధ రాజకీయ పార్టీలు ఒత్తిడి తీసుకువస్తున్నాయని, ప్రస్తుతం ఫాం ఆయిల్ ధర టన్నుకు రూ.13 వేలు ఉందని తెలిపారు.కె.యన్ బయోసైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కుశాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి 500 ఎకరాలకు ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రస్తుతం భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఫాం ఆయిల్ గెలల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూమిని కేటాయిస్తే ఈ ప్రాంతంలో ఫాం ఆయిల్ ఫ్యాక్టరిని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు త్వరలోనే సంబంధిత అధికారులతో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జైన్ కంపెనీ జనరల్ మేనేజర్ స్టేట్ టెక్నికల్ హెడ్ యస్. భవాని ప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఫాం ఆయిల్ తోటలకు తీసుకోవలసిన యాజమాన్య పద్దతులు, డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని వివరించారు. అనంతరం ఇఫ్కో ఫీల్డ్ ఆఫీసర్, హనుమకొండ జె. అక్షయ్ రెడ్డి ఇఫ్కో కంపెని వారు ములుకనూరు సంఘానికి ఇచ్చిన రెండు డ్రోన్ల పని తీరు గూర్చి వివరిస్తూ, వాటిని సంఘ సభ్యులకు అందుబాటులో సంఘం ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, రైతులు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యానవన శాఖ అధికారిణి మానస, మండల వ్యవసాయ అధికారి యం.డి అఫ్జల్ పాషా, సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు, సంఘ వ్యవసాయ అధికారులు,సంఘ సభ్యులు, ఎల్కతుర్తి మండల ఆయిల్ ఫామ్ రైతులు ఎడ్ల రవీందర్ రెడ్డి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమనేత అద్దంకి దయాకర్‌కు సముచిత స్థానం ఇవ్వాలి

- వరంగల్,హన్మకొండ జిల్లాల మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం
- నామినేటెడ్ పోస్టులలో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలిలి
- పిల్లి సుధాకర్ రాష్ట్ర అధ్యక్షులు మాల మహానాడు

జ్యోతి నగర్ జులై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : జాతీయ మాల మహానాడు వరంగల్,హనుమకొండ జిల్లాల విస్తృత సమావేశం స్థానిక నందనార్ మాల కల్యాణ వేదికలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి,నేటి ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషిచేసి, ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన సామాజిక ఉద్యమ నేత డాక్టర్ అద్దంకి దయాకర్ కు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పించాలని కోరారు.ఇటీవలే కాకతీయ యూనివర్సిటీ లో ప్రకటించిన పాలక మండలిలో మాల సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని, కాకతీయ యూనివర్సిటీ లో మాలలను అణిచివేస్తున్నారని అన్నారు, తెలంగాణ ఉద్యమలో క్రియాశీలక భూమిక పోషించిన మాలలకు నామినేటెడ్ పోస్టుల్లో తగుప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు,జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు,మాల సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య, రాష్ట్ర కార్యదర్శి సాంబయ్య,జై భీమ్ సైనిక్ దళ్ రాష్ట్ర కన్వీనర్ అసాది పురుషోత్తం,సిటీ అధ్యక్షులు అంకేశ్వరపు రామచందర్,నాయకులు బూడిద నాగరాజు,బొల్లం రాంకుమార్, దావ రవి,సాదు కుమారస్వామి, అంకుస్ రవి,ఉసిళ్ళ ఉదయ్,పొనుగంటి లక్ష్మీ నారాయణ, పెరుమాండ్ల రవి, గార ఉపేందర్, శ్రీనివాస్, దేవేందర్, సంపతి రఘు, అనిత,మాధవి, తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem
Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609